ప్రతిపక్షం

www.prathipaksham.in

మంగళవారం 18.11.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 238 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



బవుమాకు క్షమాపణలు చెప్పిన బుమ్రా 12

డిసెంబర్‌లో ‘పంచాయతీ’

పార్టీపరంగా బీసీలకు 42 శాతం కోటా



- కేంద్రం నిధులు మురిగిపోకుండా నిర్ణయం
- మార్చిలోగా ‘స్థానిక’ అన్ని ఎన్నికల నిర్వహణ
- కోర్టు తీర్పుకు లోబడి పరిషత్, మున్సిపల్‌ఎన్నికలు
- డిసెంబర్ 1 నుంచి 9 వరకు రెండేండ్ల పండుగ
- డిసెంబర్ 8, 9 తేదీలలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- గిగ్ వర్కర్ల సంక్షేమానికి కూడా కేబినెట్ ఓకే
- అసెంబ్లీలో చర్చించాకే సమగ్ర పాలసీ రూపకల్పన
- సౌదీ మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- కీలక నిర్ణయాలు తీసుకున్న తెలంగాణ కేబినెట్
- వివరాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పొంగులేటి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 17: ‘బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల మీద మంత్రివర్గ భేటీలో సుదీర్ఘంగా చర్చించాం. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు ఇచ్చే నిధులు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆగిపోయాయి. ఈ మార్చిలోగా ఎన్నికలు నిర్వహించకుంటే మూడు వేల కోట్లు మురిగిపోతాయన్న విషయంపై కూలకషంగా చర్చించి, ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నాం’ అని రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. 50 శాతం రిజర్వేషన్ మించకుండా ఎన్నికలకు వెళ్లాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినందున, అందుకు అనుగుణంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వారం, పది రోజులలో నోటిఫికేషన్ విడుదలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని

..:: మిగతా 2లో

ప్రతిపక్షం ఎఫెక్ట్.. అక్రమ కట్టడాల కూల్చివేత

..:: 5లో





దగ్ధమవుతున్న బస్సు



నజీరుద్దీన్ కుటుంబానికి మంత్రి అజార్ పరామర్శ

సౌదీలో ఘోర విషాదం

45 మంది సజీవ దహనం

మృతులంతా హైదరాబాద్ వాసులే

ఒకే కుటుంబం నుంచి 18 మంది మృతి.. బతికి బయటపడింది ఒక్కరు మాత్రమే

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విద్యానగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్ (65) కుటుంబంలో18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు ఉన్నారు. వీరిలో పది మంది పిల్లలు ఉన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ నసీరుద్దీన్‌ఇంటికి వెళ్లి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల బంధువులను పరామర్శించారు. బీఆర్ఎస్ తరఫున ఆ పార్టీ నేతల బృందం కూడా సౌదీ వెళ్లాలని నిర్ణయించింది.


- ఒక్కసారిగా ఉలిక్కిపడిన మహా నగరం
- మక్కా నుంచి మదీనా వెళుతుండగా దుర్ఘటన
- ఉమ్రా యాత్రికుల బస్సును ఢీకొన్న ట్యాంకర్
- నిదురలోనే ప్రాణాలు వదిలిన యాత్రికులు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ
- ఇది అంతులేని శోకమన్న సీఎం రేవంత్ రెడ్డి
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం
- ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న మంత్రి ‘పొన్నం’
- బాధిత కుటుంబాలకు పీసీసీ చీఫ్ పరామర్శ
- ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ
- విషయం తెలిసి చలించిపోయానన్నఎంపీ అసదుద్దీన్
- నేడు సౌదీకి మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం బృందం
- బీఆర్ఎస్ తరఫున కూడా సౌదీకి ప్రత్యేక ప్రతినిధులు

ప్రతిపక్షం ప్రతినిధి

మక్కా (సౌదీ అరేబియా) నవంబర్ 17: మక్కా నుంచి మదీనాకు వెళుతున్న యాత్రికుల బస్సు ప్రమాదంలో 45 మంది మరణించారు. 18 మంది మహిళలు, 18 మంది పురుషులు, పదిమంది చిన్నారులు ఈ ఘటనలో చనిపోయారు. బస్సులో ఉన్న వారందరూ హైదరాబాద్‌కు చెందినవారని జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. సిటీ నుంచి 54 మంది మక్కా యాత్రకు వెళ్లారు, అందులో 46 మంది బస్సులో మక్కా నుంచి మదీనాకు వెళుతుండగా వీరు ప్రయాణిస్తున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో తీవ్ర విషాదం నెలకొంది. బస్సులో మంటలు చెలరేగి క్షణాలలో మొత్తం వ్యాపించడంతో ఒక్కరు మినహా 45 మంది సజీవ దహనం అయ్యారు. అబ్దుల్ షోయబ్ అనే వ్యక్తి గాయాలతో బయటపడ్డాడని అధికారులు తెలిపారు. మృతులు హైదరాబాద్ మల్లెపల్లి, బజార్ ఘాట్, ఆసిఫ్ నగర్ కు చెందినవారు. సోమవారం తెల్లవారుజామున దాదాపు 1.30 గంటలకు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో చనిపోయిన వారంతా హైదరాబాద్ కు చెందిన వారని ఆలస్యంగా తెలిసింది. అబ్దుల్ షోయబ్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. బస్సు ప్రమాదం మృతులలో రహీమున్నీసా, రహమత్ బీ, షెహనాజ్ బేగం, పర్వీన్ బేగం, జకియా బేగం, షౌకత్ బేగం,

..:: మిగతా 2లో

స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



- ఫిరాయింపుల కేసులో జాప్యమెందుకు!
- మీరు తగిన నిర్ణయం తీసుకుంటారా?
- లేదా మమ్మల్నే చర్యలు తీసుకోమంటారా!
- 4 వారాలలో మాకు జవాబు చెప్పండి
- స్పీకర్ కు రాజ్యాంగ రక్షణ లేదని ముందే చెప్పాం
- ‘న్యూ ఇయర్’ ఎక్కడ జరుపుకుంటారో తేల్చుకోండి
- సీజే గవాయి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 17 : తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ‘మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా? అని ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టు ధిక్కార పిటిషన్‌పై స్పీకర్‌కు నోటీసులు జారీచేసింది. నాలుగు వారాలలో తగిన జవాబు చెప్పాలని ఆదేశించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలలలోగా నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. మూడు నెలలలోగా తగిన నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వచ్చే వారం లోపలే నిర్ణయం తీసుకోవాలని, లేదంటే స్పీకర్ కంటెంప్ట్‌కు సిద్ధం

..:: మిగతా 2లో

షేక్ హసీనాకు మరణశిక్ష



- ఢాకా అల్లర్లకు ఆమే కారణం
- దోషిగా తేల్చి తీర్పు చెప్పిన ఐసీటీ
- తీవ్రంగా వ్యతిరేకించిన హసీనా మద్దతుదారులు
- తానెవరికీ భయపడబోనన్న బంగ్లా మాజీ ప్రధాని
- యూనస్ సర్కార్ కుట్రలు చేస్తోందని ఆరోపణలు

ఢాకా (బంగ్లాదేశ్)

నవంబర్ 17: బంగ్లాదేశ్ రాజధాని ఢాకా అల్లర్ల కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష పడింది. మానవత్వానికి భిన్నంగా ఆమె అనేక నేరాలకు పాల్పడ్డానే అంశం మీద విచారణ జరిపిన ‘ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ కోర్టు’ షేక్ హసీనాను దోషిగా తేల్చింది. నిరుడు జూలై – ఆగస్టులో విద్యార్థుల

..:: మిగతా 2లో



తెలంగాణ రైతుల సమస్యలు పరిష్కరించండి

- 25 శాతం పరిమితితో అనేక ఇబ్బందులు
- పత్తి, సోయాబీన్ కొనుగోలు పరిమితి ఎత్తేయాలి
- రంగు మారిన పంటలను కూడా కొనుగోలు చేయాలి
- కేంద్ర అధికారుతో సమీక్ష నిర్వహించిన కిషన్ రెడ్డి, తుమ్మల

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 17: రైతులు రేయింబవళ్లు కష్టపడి సాగు చేసిన పంటలు వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోతున్నారని వ్యవసాయ మంత్రి తుమ్మల అన్నారు. తమ పంటలను కొనుగోలు చేస్తారని ప్రభుత్వాలపై నమ్మకాలను ఉంచి, కొనుగోలు కేంద్రాలకు పంటలను తీసుకొస్తే, అక్కడికి వచ్చాక కేంద్రం పెట్టిన

..:: మిగతా 2లో

తెలంగాణలో పెరిగిన చలి

- వేగంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- గజగజా వణుకుతున్న జనం
- మరో రెండు రోజులు ఇదే పరిస్థితి
- హెచ్చరించిన వాతావరణ శాఖ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, నవంబర్ 17: తెలంగాణలో చలితీవ్రత పెరిగింది. ఎముకలు కొరికే చలికి జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఉదయం భారీగా పొగమంచు కురుస్తున్నది. దానికి తోడు చలిగాలులు వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల రెండురోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్,

..:: మిగతా 2లో





బిహార్ సీఎం నితీశ్ కుమార్ రాజీనామా

సోమవారం ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రివర్గాన్ని రద్దు చేసే నిర్ణయం తీసుకున్నారు. సమావేశం ముగిసిన వెంటనే రాజ్ భవన్ వెళ్లి గవర్నర్‌కు రాజీనామాను సమర్పించారు.

11



ఉగ్రవాదానికి మద్దతిస్తే ముప్పు తప్పదు

ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాకిస్తాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని అన్నారు.

11



సీఎం స్టాలిన్, పలువురికి బాంబు బెదిరింపు

తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. సీఎం ఎంకే స్టాలిన్ సహా పలువురు సినీ ప్రముఖులకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు.

11



దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాల జోరు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల జోరును కొనసాగించాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, దేశీయంగా కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సోమవారం లాభాలతో ముగిశాయి.

11

రాష్ట్రీయం



ఆరోగ్య శాఖలో కొలువుల పండుగ

- రెండేండ్లలో 9 వేల పోస్టుల భర్తీ
- 1,284 మందికి తాజాగా ఎల్టీ ఉద్యోగాలు
- లిస్ట్ విడుదల చేసిన మంత్రి 'దామోదర'

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17 : డాక్టర్లు, వైద్య సిబ్బందితో నిండుగా ఉన్న ప్రభుత్వ హాస్పిటళ్లు పేషెంట్లకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ (గ్రేడ్-2) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను సోమవారం ఆయన విడుదల చేశారు. ప్రభుత్వ హాస్పిటళ్లలోని 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి గతేడాది చివరిలో నోటిఫికేషన్ విడుదల చేయగా, 24,045 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 23,323 మంది నిర్వహించిన పరీక్షకు ఎంపికైన వారి జాబితాను మెడికల్ బోర్డు సిద్ధం చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు, వారు సాధించిన మార్కుల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటళ్లలో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొమ్మిది వేలకు పైగా పోస్టులను భర్తీ చేశామని, మరో ఏడు వేలకుపైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. వీలైనంత త్వరలో మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

స్వగృహ ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం

- 59 ప్లాట్ల విక్రయం: రూ. 46 కోట్ల ఆదాయం
- నేడు మరో 104 ప్లాట్లకు బహిరంగ వేలం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17 : రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధ్వర్యంలోని ఓపెన్ ప్లాట్ల విక్రయాలకు మరోసారి మంచి స్పందన వచ్చింది. నగర శివారు ఓఆర్ఆర్ కు సమీపంలోని తొర్రూర్, కుర్మల్ గూడ, బహదూర్ పల్లి, ప్రాంతాలో ని163 ప్లాట్లకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించారు. తొర్రూర్ 59 ప్లాట్లకు వేలం అత్యధికంగా చదరపు గజానికి రూ. 39 వేల ధర పలికింది. మొత్తం మీద చదరపు గజానికి సగటున రూ. 28,700 ధర పలికింది. ఇక్కడి భూములకు కనీస ధర రూ. 25 వేలుగా నిర్ధారించి వేలం నిర్వహించారు. తొలి రోజు రూ. 46 కోట్ల మేర ఆదాయం వచ్చిందని స్వగృహ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ వేలం పాటలో 110మంది బిడ్డర్లు పాల్గొన్నారన్నారు.తొర్రూర్ ప్రాంతం లోని మిగిలిన 65 ప్లాట్లకు, కుర్మల్ గూడ లోని 25 ప్లాట్లు, బహదూర్ పల్లి లోని 13 ప్లాట్లకు మంగళవారం నాడు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఘనంగా అందెశ్రీ సంతాప సభ

- అందరం ఒక్కటై నిర్వహించాలి
- సన్నాహక సమావేశంలో మంత్రి 'అడ్లూరి'

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ సంతాప సభ రాష్ట్ర గౌరవానికి తగ్గట్టు, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా నిర్వహించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన తన నివాసంలో కవులు, కళాకారులు, దళిత సంఘాలు, ప్రజా సంస్థలు, ఉద్యోగ సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచిన నాయకుడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం నుంచి కళాకారులకు అధిక గౌరవం దక్కేలా తీసుకున్న చర్యల వరకూ సీఎం దళిత-బహుజన వర్గాల పక్షాన నిలిచారని గుర్తుచేశారు. అందెశ్రీ రచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు అని మంత్రి పేర్కొన్నారు. సంతాప సభను సాంస్కృతిక-సామాజిక ఘట్టంగా ప్రజలు, కవులు, కళాకారులు, విద్యార్థులు, సంఘాలు అందరూ పాల్గొనే వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ విద్యాసాగర్, టీఎంఆర్పీఎస్ నేతలు మేడి పాపయ్య, ఇటుక రాజు, రమేష్, సతీష్ మాదిగ,జెన్కో మేడి రమేష్, సంగీతం రాజలింగం, అరెపల్లి రాజేందర్, మోహన్, చింతా బాబు, మంచాల యాదగిరి, గంట సుదర్శన్,అందె రుక్కమ్మ, ముంజగాల విజయ్ కుమార్, మల్లెపోగు శ్రీనివాస్, జేడి నరసింహ ఐఎన్టీయూసీ శివ, భీమ్, రవికిరణ్, శివ, లాజర్, సుగుణమ్మ, యోసేపు, యాదగిరి, శంకర్,ఓయూ రీసెర్చ్ స్కాలర్ పాల్వాయి నాగేష్ సూచనలు తెలిపారు.

తెలంగాణ రైతుల సమస్యలు పరిష్కరించండి

మొదటిపేజీ తరువాయి

నిబంధనలతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. పెసళ్లు, కందులు, పొద్దుతిరుగుడు వంటి పంటలపై 25 శాతం కొనుగోలు మాత్రమే పరిమితి పెట్టి, రైతుల పంటలో 25 శాతం మాత్రమే కనీస మద్దతు ధరకు అమ్ముకుని, మిగతా పంటను తక్కువ ధరకు అమ్ముకోవల్సిన పరిస్థితిని తీసుకొచ్చిందని విమర్శించారు. 25 శాతం పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎన్నిసార్లు కోరినా ఫలితం లేదన్నారు. చివరికి రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్రమే మద్దతు ధర చెల్లించి, గత రెండు సంవత్సరాల నుండి మిగిలిన పంటలను కొనుగోలు చేస్తుందని మంత్రి చెప్పారు. ఇక సోయాబీన్ విషయంలో అకాల వర్షాలు పడి, రంగు మారగానే, కొనుగోళ్లు జరపకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసారన్నారు. రంగు మారిన పంటను కూడా కొనాలని కేంద్రాన్ని కోరుతున్నప్పటికి పట్టించుకోలేదని ఆరోపించారు. నాఫెడ్ నుండి గాని, కేంద్రం నుండి గాని ఎటువంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. కొనే 25శాతం పంటకి ఇన్ని నిబంధనలా అని ప్రశ్నించారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో జౌళి శాఖ సెక్రటరీ, అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల సచివాలయం నుండి పాల్గొన్నారు. జిన్నింగ్ మిల్లుల అసోషియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సమీక్షలో మంత్రి మాట్లాడుతూ, కేంద్రం కోరినట్టుగా రాష్ట్రం నుండి జిల్లాల వారిగా సరాసరి పత్తి దిగుబడి గణాంకాలను కలెక్టర్ల ద్వారా తెప్పించుకొని, సీసీఐ కి పంపించడం జరిగిందని తెలిపారు. మొదట ఎకరానికి 11 క్వింటాళ్ల చొప్పున సేకరించి, కొన్ని రోజుల తరువాత ఆ పరిమితిని 7 క్వింటాళ్లకు తగ్గిస్తూ, ఎకరానికి 7 క్వింటాళ్ల వరకు మాత్రమే కొంటామని రైతులను అయోమయానికి గురిచేశారు. ఈ విషయంలో కూడా ఎన్నోసార్లు కేంద్రాన్ని విజ్ఞప్తి చేసినట్టుగా మంత్రి తెలియజేశారు.



కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. సర్పంచ్ ఎలక్షన్లు డిసెంబర్లోనే నిర్వహిస్తాం. వచ్చే ఏడాది మార్చితో రూ.3వేల కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉండటంతో సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయ్యాం. హైకోర్టు తీర్పు అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్తాం.
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నజీరుద్దీన్ కుటుంబానికి పీసీసీ చీఫ్ పరామర్శ



ఉమ్రా యాత్రకు వెళ్లే ముందు నజీరుద్దీన్ కుటుంబసభ్యులు

సౌదీలో ఘోర విషాదం

మొదటిపేజీ తరువాయి

ఫర్హీన్ బేగం, జహీన్ బేగం, గౌసియా బేగం, కదీర్ మహ్మద్, మహ్మద్ మౌలానా, షోయబ్ మహ్మద్, సోహైల్ మహ్మద్, మస్తాన్ మహ్మద్, మహ్మద్ మంజూర్, మహ్మద్ అలీతో పాటు మరో ఇద్దరు ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారుప్రమాదం జరిగిన సమయంలో చాలా మంది ప్రయాణికులు నిద్రపోతున్నారు. ట్యాంకర్ నుంచి డీజిల్ లీక్ కావడం ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాలలో బస్సు మంటలలో కాలి బూడిదైంది. ఉమ్రా యాత్ర పూర్తి చేసిన తరువాత, వారంతా జియారత్ కోసం మదీనా వైపు వెళుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబంలో ఎనిమిది మంది చనిపోగా, మరో కుటుంబంలో ఏడుగురు మృతిచెందారని సమాచారం.

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్

సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణ యాత్రికులు సజీవ దహనం అయ్యారు. మక్కా నుండి మదీనాకు ప్రయాణిస్తున్న సమయంలో డీజిల్ ట్యాంకర్, యాత్రికుల బస్సు ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. సీనియర్ అధికారులు సౌదీ అరేబియా రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నారు. బస్సు ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవడానికి, తెలంగాణ నుంచి ఎంత మంది వ్యక్తులు ఉన్నారో నిర్ధారించడానికి చర్యలు చేపట్టారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నంబర్లు. వందన, పీఎస్ టు రెసిడెంట్ కమిషనర్, లైజన్ హెడ్ +91 98719 99044, చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ +91 99583 22143. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ +91 96437 23157.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

సౌదీలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారిని గుర్తించాలని, గాయపడిన వారికి అన్ని విధాలా సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, సౌదీ రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి తెలంగాణ సచివాలయంలో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదానికి సంబంధించి బాధితుల కుటుంబాలకు సమాచారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు హెల్ప్‌లైన్ నంబర్లను విడుదల చేసింది, తద్వారా కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం అందుతుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం

సౌదీ ఆరేబియాలో బస్సు ప్రమాదానికి గురైన దుర్ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ నేతృత్వంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన ఒక అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీ అరేబియాకు పంపించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు మృతదేహాలకు మత సంప్రదాయాల ప్రకారం అక్కడే అంత్యక్రియలు చేయాలని, అందుకోసం బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ అరేబియా తీసుకెళ్లడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ ఘటనపై ఎప్పటికప్పుడు వివరాలు, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ కుటుంబీకులు, బంధువులకు సమాచారం కోసం సచివాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు.

ఒకే కుటుంబంలో 18 మంది

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విద్యానగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్ (65) కుటుంబంలో18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు ఉన్నారు. వీరిలో పది మంది పిల్లలు ఉన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ నసీరుద్దీన్ఇంటికి వెళ్లి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల బంధువులను పరామర్శించారు. బీఆర్ఎస్ తరపున ఆ పార్టీ నేతల బృందం కూడా సౌదీ వెళ్లాలని నిర్ణయించింది. ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్ర సంతాపం తెలిపారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని ఎంబసీ, జెద్దాలోని కాన్సులేట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రియాద్‌లో భారత ఎంబసీతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ ఘోర దుర్ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని హైదరాబాద్ ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారిని అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

కావాలని స్పష్టం చేసింది. స్పీకర్‌కు రాజ్యాంగ రక్షణ లేదని ముందే చెప్పామని గుర్తు చేసింది. న్యూ ఇయర్ ఎక్కడ జరుపుకోవాలో స్పీకర్ నిర్ణయించుకోవాలని సీజేఐ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో, స్పీకర్ తరపున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి నాలుగు వారాలలోగా విచారణ పూర్తి చేస్తామని వెల్లడించారు. రోజువారీ విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. నాలుగు వారాలలో జవాబు చెప్పాలని స్పీకర్‌ను ఆదేశించింది.

పెరిగిన చలి

మొదటిపేజీ తరువాయి

కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో చలిగాలులు వీస్తాయని హెచ్చరించింది.మంగళవారం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో శీతలగాలులు వీచే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటలలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అదే సమయంలో హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం ఉదయం ఈ సీజన్‌లోనే కనిష్టానికి పడిపోయాయని వాతావరణశాఖ తెలిపింది. హైదరాబాద్ వర్సిటీ పరిధిలో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది. రాజేంద్రనగర్‌లో 10, కంటోన్మెంట్‌లో 11.2, మారేడ్‌పల్లిలో 11.5, కుత్బుల్లాపూర్‌లో 12, గచ్చిబౌలిలో 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయని, రెండు రోజులు చలి కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

డిసెంబర్‌లో 'పంచాయతీ'

మొదటిపేజీ తరువాయి

నిర్ణయించించిందని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 9న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని, ఇందుకుగాను ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పరిశ్రమలపై పన్ను విధించాలని నిర్ణయించామని తెలిపారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ కు పెట్టేందుకు కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన రెండేండ్ల పండుగ నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

రాహుల్ గాంధీ ప్రకటనకు కట్టుబడి

ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న రాహుల్ గాంధీ ప్రకటనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి తెలిపారు. అయితే, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సహకరించడంలేదన్నారు. అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కు పంపినా, అక్కడే పెండింగ్ లో ఉందని, అలాగే రాష్ట్రపతి వద్ద ఈ బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన లేదన్నారు. దీంతో ఈ విషయంపై ప్రభుత్వం కోర్టుకు వెళ్లిందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కాంగ్రెస్‌పార్టీ తరపున 42 శాతం బీసీలను నిలబెట్టాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలోనే గిగ్ వర్కర్ల బిల్లుకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇంతవరకు గిగ్ వర్కర్లకు ఏ రాష్ట్రంలో కూడా సంక్షేమానికి సంబంధించి నిర్ణయం తీసుకోలేదని, తెలంగాణాలో ఆ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. అసెంబ్లీలో తగిన చట్టాన్ని తీసుకురావాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నదని వివేక్ తెలిపారు.

షేక్ హసీనాకు మరణశిక్ష

మొదటిపేజీ తరువాయి

నిరసనల అణచివేత సమయంలో దాదాపు 1,400మంది మృతిచెందారని ఐసీటీ న్యాయమూర్తి తెలిపారు. తనకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న వారిని చంపేయాలని షేక్ హసీనా ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఆగస్టు ఐదున ఢాకాలో నిరసనకారులపై ఆర్మీ విచ్చలవిడి కాల్పులు జరిపిందని, వారిపై హెలికాప్టర్లు, ప్రాణాంతక ఆయుధాలు ఉపయోగించాలని షేక్ హసీనా ఆదేశించారని చెప్పారు. ఈ మేరకు దర్యాప్తు నివేదికను చదివి వినిపించారు. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ కోర్టు తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హసీనా మద్దతుదారులు యూనస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు చేశారు.

నేను దేనికీ భయపడను: షేక్ హసీనా

తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని షేక్ హసీనా ఖండించారు. తన పాలనలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందన్న ఆరోపణలను కొట్టిపారేశారు. 'నేను పది లక్షల మంది రోహింగ్యాలకు ఆశ్రయం ఇచ్చాను. కానీ, వారు నన్ను మానవ హక్కులను ఉల్లంఘించానని ఆరోపిస్తున్నారు?' అని అన్నారు. ఐసీటీ తీర్పుకు ముందు హసీనా తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. యూనస్ ప్రభుత్వం తన పార్టీ అయిన అవామీ లీగ్‌ను పూర్తిగా నాశనం చేయాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. 'మా పార్టీని నాశనం చేయడం అంత సులభం కాదు. అవామీ లీగ్ అధికార దురాక్రమణదారుల జేబుల లోంచి వచ్చిందికాదు. అట్టడుగు స్థాయి నుంచి పుట్టుకొచ్చింది' అని వ్యాఖ్యానించారు. తమ పాలనలో దోపిడీలు, నేరాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇప్పటి తాత్కాలిక ప్రభుత్వ హయాంలో నేరగాళ్లు హీరోలు అవుతున్నారని, తనపై కుట్రలు పన్ని తప్పుడు కేసులు నమోదు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అంగన్వాడి చిన్నారులకూ 'విజయ' పాలు

- పైలెట్ ప్రాజెక్ట్ గా ములుగు జిల్లా ఎంపిక
- పౌష్టికాహార లోపం లేని తెలంగాణే లక్ష్యం
- మహిళా, శిశు సంక్షేమ మంత్రి సీతక్క



ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, నవంబర్ 17: రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలను రోజూ అందించే ప్రక్రియను సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. అధిక వెనుకబాటుతో ఉన్న ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. తల్లితండ్రులను కలిసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. తల్లితండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేస్తే వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రులకు మార్పిడి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.





ఆరోపణలకు సమాధానం ఇవ్వడం లేదు

- వందిమాగధులతో మాట్లాడిస్తున్నారు
- హరీశ్ రావుపై మండిపడిన జాగృతి కవిత
- ఖమ్మం జిల్లాలో సాగిన జాగృతి జనం బాట

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 17: ఖమ్మం జిల్లాలో జనం బాట పర్యటనలో భాగంగా జాగృతి కవిత వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని కుదిపేశాయి. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలో సోమవారం ఆమె ప్రజల సమస్యలను వింటూ, ప్రతిపక్షాల వైఫల్యాలను బహిరంగంగా ఎత్తిచూపారు. హరీశ్ రావు మీద వచ్చిన ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. ఆరోపణలు వచ్చినప్పుడు వివరణ ఇవ్వాల్సినవారు కాకుండా, ప్రతిసారీ వందిమాగధులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీ ఉప ఎన్నిక ఫలితంపై కూడా ఆమె విమర్శలు చేశారు. 'కాంగ్రెస్‌పై గ్రామాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. అయినా కాంగ్రెస్ గెలవడం అంటే బీజేపీ, బీఆర్ఎస్ రెండూ పూర్తిగా విఫలమయ్యాయనే అర్థమని' స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై నిజమైన పోరాటం చేయకపోవడం వల్లే జాగృతి ముందుకు వచ్చిందన్నారు. మధిరలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేకపోయిన చోట ప్రజలు, ప్రవాసాంధ్రులు ఆలయ అభివృద్ధికి ముందుకు రావడం మన సంస్కృతికి నిదర్శనమని ప్రశంసించారు. గతంలో ఎన్టీఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఈ ఆలయాన్ని దర్శించుకున్నారని గుర్తు చేస్తూ, ప్రజల సమస్యలు తీర్చేందుకు స్వామివారు తమకు శక్తినివ్వాలని ఆకాంక్షించారు.

జీవీఆర్ ఓపెన్ కాస్ట్, వైరా ప్రాంతాలలో

జనం బాట కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి, జీవీఆర్ ఓపెన్ కాస్ట్, వైరా ప్రాంతాలలో కవిత పర్యటించారు. వివిధ సమస్యలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి పనులు నత్తనడకన సాగడం, పాత సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జిల్లాకు అదనంగా మూడున్నర లక్షల ఎకరాలకు నీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ డిజైన్ చేసిన సీతారామ ఎత్తిపోతల పథకం పన్నెండేళ్లుగా ఆలస్యం అవుతోందన్నారు. సత్తుపల్లి జీవీఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. సింగరేణి సంస్థ లాభాలకే ప్రాధాన్యం ఇచ్చి, కార్మికుల భద్రత, ఇన్సూరెన్స్, ఆరోగ్య అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. 19న హెచ్ఎంఎస్, జాగృతి ఆధ్వర్యంలో సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామన్నారు.



డిజిటల్ విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ వర్సిటీ

- నేడు సీఎం సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు
- కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో అవగాహన ఒప్పందం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: 'ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ' స్థాపనకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ అవగాహన ఒప్పందంపై సంతకం చేయనుంది. మంగళవారం ఉదయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సంతకాలు చేయనున్నారు. ఈ చారిత్రాత్మక భాగస్వామ్యంతో బీఆర్ఏఓయూ ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఎదగడానికి ముందడుగు వేస్తోంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ప్రధాన చొరవలలో టెక్నాలజీ ఎనేబుల్డ్ లెర్నింగ్, కృత్రిమ మేధస్సులో మైక్రో క్రెడెన్షియల్స్ ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ బ్లూప్రింట్‌ను రూపొందించడం, వర్చువల్ ల్యాబ్‌లకు మద్దతు, ప్రాంతీయ డిజిటల్ లెర్నింగ్ కన్సార్టియం తదితరాలు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రయత్నాలతో నాణ్యమైన విద్యను అందుబాటులోకి విశ్వవిద్యాలయం తెస్తుంది. విద్యావేత్తలు, అభ్యాసకులను శక్తివంతం చేయనుంది. తెలంగాణలో విద్యా ఆవిష్కరణలకు మార్గదర్శిగా ఉంటుంది.



పెన్షనర్ల సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి

- ఆచార్య కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీపీజేఏసీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇందిరా పార్క్‌లో మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు జాక్ అధ్యక్షులు కె. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. పూర్ణచంద్రరావు, ఆచార్య కోదండరామ్ , మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరికీ పెన్షనరీ ప్రయోజనాలను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల డీఏలను విడుదల చేయాలని, ఈహెచ్‌ఎస్ కార్డులు అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆర్థిక ఇబ్బందులు, వాటి దుష్పరిణామాలు దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే నిధులను విడుదల చేసి, సంబంధిత అన్ని బెనిఫిట్లు అందించాలని కోరారు. జాక్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎంవీ నర్సింహారావు, వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

'సౌదీ' ప్రమాదంపై మేయర్ దిగ్భ్రాంతి

- బాధితులకు అండగా ఉంటామని భరోసా

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: సౌదీ అరేబియాలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంపై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సౌదీలో చోటు చేసుకున్న ప్రమాదంలో హైదరాబాదీలు మరణించడం తనను కలచివేసిందన్నారు. మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. గాయపడ్డ వారు అత్యంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ధైర్యం, ఓదార్పు కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని మేయర్ చెప్పారు.



ఎంకేఎస్ జిల్లా అధ్యక్షుడిగా సంజయ్ ఎన్నిక

- 23న ప్రమాణం చేయనున్న నగర తొలి మేయర్

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17: మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ ఈ నెల 23న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘంలో సన్మాన మహోత్సవం సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు కుల ముఖ్య పెద్దలు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులు తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మున్నూరు కాపు సభ్యులందరికీ తన తండ్రి డి. శ్రీనివాస్ చేసిన సేవా కార్యక్రమాలు అన్నితాను చేస్తానని తెలిపారు. సంజయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ తనయుడు.





మదీనా బస్సు ప్రమాదం హృదయ విదారకం

- బాధిత కుటుంబాలకు జేఐహెచ్ తెలంగాణ అమీర్ పరామర్శ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: సౌదీ అరేబియాలోని మదీనా వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం కారణంగా తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన హైదరాబాద్‌లోని బాధిత కుటుంబాలను జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ అమీర్ ముహమ్మద్ అజహరుద్దీన్ పరామర్శించారు. ఆత్మీయులను కోల్పోయిన ఐదు కుటుంబాలను ఆయన స్వయంగా కలిసి, వారికి ఓదార్పునిచ్చారు. బాధితులతో మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ దుఃఖంలో వారికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరణించినవారు అల్లాహ్ అతిథులు. అల్లాహ్ వారికి జన్నతుల్ ఫిర్దౌస్లో అత్యున్నత స్థానాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అమీర్ హల్కా వెంట జాతీయ వ్యవహారాల కార్యదర్శి సయ్యద్ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్, ప్రజా సంబంధాల అసిస్టెంట్ కార్యదర్శి సయ్యద్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ నాసిర్, మరియు ముహమ్మద్ సిద్దిక్ కూడా ఉన్నారు. మృతదేహాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, వాటిని స్వదేశానికి తరలించడానికి తగిన దౌత్యపర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయపడిన ముహమ్మద్ షోయబ్‌కు ఉత్తమన వైద్య చికిత్స అందించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వ సహాయం,చట్టపరమైన తోడ్పాటు అందించాలని కోరారు.



బస్సు ప్రమాదం తీవ్ర విచారకరం

- జేఐహెచ్ నగర-ప్రెసిడెంట్ డా. ముబష్షిర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, నవంబర్ 17: సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన భయంకర బస్సు ప్రమాదం ఒక తీరని శోకాన్ని మిగిల్చిందని జమాతే ఇస్లామీ హింద్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డా. ముబష్షిర్ అహ్మద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఈ యాత్రికుల త్యాగాన్ని ఉన్నతంగా ప్రస్తుతించారు. హజ్, ఉమ్రా చేసేవారు అల్లాహ్ యొక్క అతిథులన్న ప్రవక్త వాక్కును గుర్తు చేస్తూ, పవిత్ర ఉమ్రా యాత్రలో తమ జీవితాలను ముగించుకున్నారు. ఇది సాధారణ మరణం కాదు, భక్తి పారవశ్యంలో, అల్లాహ్ మార్గంలో సాగుతున్నప్పుడు జరిగిన దుర్ఘటన అన్నారు. వీరికి షహాదత్ హోదా లభిస్తుందని, వారికి అత్యున్నత స్వర్గమైన జన్నతుల్ ఫిర్దౌస్‌లో విశాలమైన స్థానం కల్పించాలని ప్రార్థించారు.



పుస్తకాలు ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి
- జిల్లా గ్రంథాలయంలో వ్యాస రచన పోటీలు

ప్రతిపక్షం, సిద్దిపేట, నవంబర్ 17: గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గ్రంథాలయంలో హైస్కూల్ స్థాయి, ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులకు విడివిడిగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తకాలు మనిషి ఆత్మ అభిమానాన్ని ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రంథాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ న్యాయవాది చిత్తారి రవీందర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల వల్ల లాభాలతో పాటు అనేక నష్టాలు కూడా ఉన్నాయని అన్నారు. అందుకే దానిని మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డ్రగ్స్ యువతను పెడదోవ పట్టిస్తుందని, జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు. కావున వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ మహేందర్, రచయిత ముక్కెర సంపత్ కుమార్, గ్రంథపాలకులు కె. రాజు, దాసరి రాజు పాల్గొన్నారు.

పోలీసుల నిర్లక్ష్యం, సర్కారు వైఫల్యం

- రాజశేఖర్ హత్యకు కారణాలు ఇవే
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రతిపక్షం, షాద్ నగర్, నవంబర్ 17: కులోన్మాదులుగా మారిన కొందరు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం, పోలీసుల నిర్లక్ష్యం ఉందని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ అనే దళితుడిని హత్య చేసిన నేపథ్యంలో సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్య చేసి దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ ను బయటికి తీసుకెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ, విచారణలో నిర్లక్ష్యం చేయడంతోనే రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రిగానీ స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక



రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జాన్ వెస్లీ వెంట రాష్ట్ర నాయకులు తీగల సాగర్, స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య నరసింహ స్థానిక డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు పార్టీ నాయకులు సీను నాయక్ వీసా సాయిబాబు కొంగరి నర్సింలు శ్రీకాంత్ ఈశ్వర్ నాయక్ బేరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎఐఎఫ్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బండ సురేందర్ రెడ్డి మృతి

- పార్టీకి తీరని లోటన్న సహచరులు

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, నవంబర్ 17: ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి కరీంనగర్ లో సోమవారం రాత్రితుది శ్వాస విడిచారు. సురేందర్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శాలు, రాజకీయ తత్వ శాస్త్రానికి తన జీవితాన్ని అంకితం చేశారు. సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, పార్టీ సూత్రాల పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించి, ఫార్వర్డ్ బ్లాక్ వైపు అనివార్యంగా ఆకర్షితులయ్యారు. మృదుభాషి సహనశీలతకు పేరుగాంచిన ఆయన ఆదర్శంగా నడిచే నిజమైన పెద్దమనిషి.. తెలంగాణ పూర్వ ఐక్య ఆంధ్రప్రదేశ్ అంతటా పార్టీని స్థాపించడంలో బలోపేతం చేయడంలో ఆయన సంస్థాగత ప్రయత్నాలు చాలా ముఖ్యమైనవి. ఉన్నత పదవుల ద్వారా ఎదిగిన ఆయన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రద్ధగా పనిచేశారు. కేంద్ర సెక్రటేరియట్‌లో గౌరవనీయ సభ్యుడు. ఆయన నిబద్ధతకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది, రెండుసార్లు చైనాను సందర్శించిన ప్రతినిధి బృందంలో ఆయన పాల్గొన్నారు.





ఐపీఎల్‌లో క్రీడలతో సంబంధంలేని వారికి కెప్టెన్ వివరణలు ఇవ్వాల్సి ఉంటుంది. 10 నెలల ఇంటర్నేషనల్ క్రికెట్ ఆడిన దానికంటే 2 నెలల ఐపీఎల్‌కే ఎక్కువ అలసిపోయాను. కెప్టెన్‌గా చాలా కష్టపడ్డాను. సమీక్షల్లో పాల్గొనాలి, యాజమాన్యానికి వివరణివ్వాలి. కోచ్‌లు, కెప్టెన్లను ఎన్నో ప్రశ్నలడుగుతారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అలా ఉండదు. ఆట తెలిస్తే ఎలా ఫెయిలయ్యామో చెప్తే అర్థమవుతుంది.

- కేఎల్ రాహుల్, క్రికెటర్

ప్రతిపక్షం
Prathipaksham.in
4
హైదరాబాద్
మంగళవారం
18.11.2025
@prathipaksham
prathipakshamtvtelugu

ఓపెన్ వాయిస్

ఆహార నియమాలతో 'తలనొప్పి' మాయం

తలనొప్పి సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడంతోనే చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. కొన్నిసార్లు తలనొప్పి ఒక పట్టాన తగ్గదు. రోజుల తరబడి అలాగే ఉంటుంది. పైగా తలను ఎవరో బలమైన వస్తువుతో కొడుతున్నట్లు అనిపిస్తుంది. తల చుట్టూ విపరీతంగా నొప్పి ఉంటుంది. ఇది కొన్ని రోజులు లేదా వారాల తరబడి అలాగే ఉంటుంది. దీన్నే మైగ్రేన్ అంటారు. తలనొప్పికి, మైగ్రేన్‌కు దగ్గరి పోలిక ఉన్నా వాస్తవానికి ఇవి రెండూ భిన్న రకాల అనారోగ్య సమస్యలు. తలనొప్పి వచ్చేందుకు, మైగ్రేన్ వచ్చేందుకు భిన్న కారణాలు ఉంటాయి. మైగ్రేన్‌ను నాడీ సంబంధ సమస్యగానే చెప్పవచ్చు. కనుక మైగ్రేన్‌లో భాగంగా వచ్చే తలనొప్పి మరీ తీవ్రంగా ఉంటుంది. కొన్ని సార్లు ఈ నొప్పిని అసలు భరించలేకపోతారు. మెదడుకు అనుసంధానం అయి ఉండే నాడులు లేదా రక్త నాళాలు వాపులకు గురైనప్పుడు నొప్పి వస్తుంది. కొందరికి రోజుల తరబడి సాధారణ తలనొప్పి ఉండి అది మైగ్రేన్ గా మారుతుంది. దీర్ఘకాలంగా ఒత్తిడి ఉంటే అది మైగ్రేన్ గా మారుతుంది. నిద్ర సరిగ్గా లేకపోవడం, నిద్రపోవడంలో మార్పులు చోటు చేసుకోవడం, వాసనను ముక్కు సరిగ్గా పసిగట్టలేకపోవడం, వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల కూడా మైగ్రేన్ వస్తుంది. మహిళలకు రుతు సమయంలో వచ్చే అవకాశాలు ఉంటాయి. లేదా వారిలో హార్మోన్లలో మరీ తీవ్ర హెచ్చు తగ్గులు ఉన్నా కూడా మైగ్రేన్ సమస్య వస్తుంది. ఇది వచ్చిన వారు డాక్టర్ల సలహా మేరకు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. వారు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి. పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా మైగ్రేన్ నుంచి బయట పడవచ్చు. తలనొప్పి తగ్గుతుంది. మైగ్రేన్ ఉన్నవారు యాంటీ ఇన్ ఫ్లామేటరీ ఆహారాలు లేదా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటుండాలి. అవిసె గింజలు, వాల్ నట్స్‌లో ఈ రెండు స్వభావాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని రోజూ గుప్పెడు తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. దీనితో వాపులు తగ్గిపోతాయి. మైగ్రేన్ నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు, అల్లం కూడా మనకు మేలు చేస్తాయి. వీటిలో సహజసిద్ధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకుంటే శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీనితో మైగ్రేన్ తగ్గిపోతుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నిషియం అధికంగా ఉండే తాజా పండ్లు, కూరగాయలను తింటుండాలి. ముఖ్యంగా పాలకూర, తోటకూర, బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు, దానిమ్మ పండ్లు, టమాటా, బీట్ రూట్, కివిలు, పైనాపిల్, బొప్పాయి, అరటి పండ్లు, పుచ్చకాయలు, తర్బూజాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ మైగ్రేన్ ను తగ్గించేందుకు ఎంతగానో సహాయం చేస్తాయి. సంక్లిష్ట పిండి పదార్థాలు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఓట్ మీల్, బ్రౌన్ రైస్, కినోవా వంటి ఆహారాలను తింటుండాలి. ఇవి శరీరానికి నిరంతరం శక్తిని అందిస్తుంటాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల వాపులు తగ్గుతాయి. మైగ్రేన్ నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ తగినంత నీటిని తాగుతుండాలి. నీళ్లను సరిగ్గా తాగకపోతే డీహైడ్రేషన్ ఏర్పడి తలనొప్పి వస్తుంది. దీర్ఘకాలంలో మైగ్రేన్‌గా మారే ప్రమాదం ఉంటుంది. కనుక రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. మెగ్నిషియం అధికంగా ఉండే పాలకూర, గుమ్మడికాయ విత్తనాలు, బాదంపప్పు, బ్లాక్ బీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కూడా మైగ్రేన్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే మైగ్రేన్‌ను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.

ప్రతిపక్షం
హైదరాబాద్
మంగళవారం
18.11.2025

అమెరికా–భారత్ వ్యవసాయ ఒప్పందం

భారత ప్రభుత్వం రైతుల ఆర్థిక భద్రత, దేశం ఆహార సార్వభౌమాధికారాన్ని ప్రాధాన్యతగా పెట్టే విధానాలను రూపొందించాలి. స్వదేశీ వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, శాస్త్రీయ అంచనాను బలోపేతం చేయడం, రైతులకు సామాజిక ఆర్థిక భద్రతను అందించడం, వ్యవసాయానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. భారతదేశం అటువంటి ఒప్పందం ప్రయోజనాలను పొందగలదు. దాని సంభావ్య నష్టాలను తగ్గించగలదు. భారత వ్యవసాయం భవిష్యత్తు విదేశీ ఇన్ పుట్స్ పై ఆధారపడి ఉండటంలో లేదు, బదులుగా దాని స్వంత సహజ వనరులు, జైవిక వైవిధ్యం, రైతుల జ్ఞానం పై ఆధారపడి ఉంటుంది.



డా. కోలాహలం రామ్ కిశోర్
9849328496

అమెరికాతో భారతదేశం చేసుకునే వ్యవసాయ ఒప్పందం దేశంలో 60 శాతం మంది జనాభాకు జీవనోపాధి కల్పించే వ్యవసాయ రంగం భవిష్యత్తుపై గంభీరమైన ప్రభావాన్ని చూపగలదు. డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం విధించిన టారిఫ్‌ల భయం, భారత్ -అమెరికా వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని త్వరితగతిన అటు ముందుకు తీసుకురావడానికి దారితీసింది. భారత్ -అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం గణనీయ స్థానాన్ని ఆక్రమించింది. భారత్ అమెరికా నుండి బాదాం, సోయా బీన్ నూనె, పత్తి, హార్టికల్చర్ మొదలైన ఉత్పత్తులు, వ్యవసాయ సాంకేతికత దిగుమతి చేసుకుంటుంది. అమెరికా భారత్ నుండి మసాలా దినుసులు, బియ్యం, పత్తి నూలు, సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో, భారత్ మొత్తం వ్యవసాయ ఎగుమతులలో అమెరికా వాటా సుమారు 10 శాతంగా ఉంది, దిగుమతులలో 13 శాతంగా ఉంది. ఈ సంబంధం ఇప్పటికే సున్నిత సమతుల్యతను కలిగి ఉంది, ఏదైనా కొత్త ఒప్పందం ఈ సమతుల్యతను మార్చివేయగల అవకాశం లేకపోలేదు.

ఒప్పందం - సంభావ్య ప్రభావాలు

1. స్వదేశీ రైతులపై ఆర్థిక ఒత్తిడి: అమెరికా నుండి చౌకగా దిగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులు (హైబ్రిడ్ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు) భారతీయ మార్కెట్ లో స్థానికంగా ఉత్పత్తి చేయబడే ఉత్పత్తుల ధరలను తగ్గించగలవు. ఉదాహరణకు, అమెరికన్ సోయాబీన్ నూనె ధర భారతీయ సాగు ఖర్చుల కంటే తక్కువగా ఉంటే, భారతీయ సోయా రైతులు తమ ఉత్పత్తులకు పోటీ ధరలను పొందలేరు. ఇది చిన్న సీమాంత రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

2. ఇన్పుట్ ఖర్చులలో పెరుగుదల ఆధారపడటం: అమెరికన్ హైబ్రిడ్ విత్తనాలు తరచుగా ప్రత్యేక ఎరువులు, పురుగు మందులు సహా వాటి సంపూర్ణ ఉత్పాదకత కోసం ఒక నిర్దిష్ట ప్యాకేజీ కోరుకుంటాయి. ఇది రైతులను ఈ విదేశీ ఇన్‌పుట్స్ పై ఆధారపడేలా చేస్తుంది, దీర్ఘకాలంలో వ్యవసాయ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. 'విత్తనాలు-ఎరువులు-పురుగుమందులు' వ్యవస్థాగత చక్రాన్ని సృష్టించగలదు. ఇది బహుళజాతి కంపెనీలకు లాభదాయ కంగా ఉంటుంది. కానీ, రైతులకు ఆర్థిక బరువును కలిగిస్తుంది.

3. సాంప్రదాయిక వ్యవసాయం, జీవ వైవిధ్యం పై ప్రభావం: అమెరికన్ హైబ్రిడ్ విత్తనాల వ్యాపకం స్థానికంగా లభ్యమయ్యే రకాలు, సాంప్రదాయిక వ్యవసాయ పద్ధతులకు ముప్పుగా మారవచ్చు. స్థానిక విత్తనాల నష్టం దీర్ఘకాలిక ఆహార భద్రత, పర్యావరణ స్థిరత్వానికి గంభీర ముప్పు తెచ్చే అవకాశం ఉంది. భారతదేశం వ్యాప్తి చెందిన వ్యవసాయ వ్యవస్థ సహనం స్థానిక విత్తనాలు, సాంప్రదాయిక వ్యవసాయ జ్ఞానంపై ఆధారపడి ఉంటుంది.

ముందున్న అవకాశాలు

1. ఎగుమతి మార్కెట్‌ల విస్తరణ: ఒప్పందం భారత ఎగుమతులకు అమెరికా మార్కెట్ ప్రవేశం సులభతరం చేస్తే, ప్రత్యేకించి భారతదేశం ప్రాంతీయ వస్తువులు (మామిడి, నారింజ మొదలైనవి), జీవ వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేయబడిన ఆహార పదార్థాలకు, అది రైతులకు కొత్త ఆదాయ మార్గాలను చూపగలదు.

2. సాంకేతికత, పరిశోధనా రంగంలో సహకారం: ఈ ఒప్పందం నీటి పారుదల నిర్వహణ, మట్టి ఆరోగ్యం, పోస్ట్‌హార్వెస్ట్ నష్టాల తగ్గింపు వంటి రంగాలలో సంయుక్త పరిశోధన, సాంకేతిక బదిలీని కలిగి ఉంటే, అది దీర్ఘకాలికంగా భారత వ్యవసాయానికి ప్రయోజనకరంగా ఉండవచ్చు.



3. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రవేశం: అమెరికన్ సాంకేతికత, డిజిటల్ వ్యవసాయ పద్ధతుల ప్రవేశం ఉత్పాదకత, దాని సమర్థతను మెరుగు పరచగలదు, అయితే, ఇది చిన్న రైతులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది.

హైబ్రిడ్ విత్తనాలు, ఆరోగ్యం

హైబ్రిడ్ విత్తనాలు, క్యాన్సర్ మధ్య సంబంధం గురించి ప్రజలలో చాలా మందికి ఆందోళన ఉంది. ఈ విషయాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవడం ముఖ్యం. హైబ్రిడ్ విత్తనాలు సాంప్రదాయ సంకరణ పద్ధతుల ద్వారా రెండు వేర్వేరు జన్యురూపాలను కలపడం ద్వారా సృష్టించబడతాయి. ఇది సహజ ప్రక్రియను వేగవంతం చేయడం మాత్రమే. జన్యు రూపం మార్పు చేయబడిన జీవులు (జీఎంఓలు) ప్రయోగశాలలో జన్యువులను నేరుగా మార్చుతాయి. ఇది సహజంగా సంభవించే ప్రక్రియ కాదు. హైబ్రిడ్ విత్తనాలు తమను తాము జన్యురూపంగా మార్చుకోవడం కాదు. హైబ్రిడ్ విత్తనాలు వాటి లక్షణాల కారణంగా నేరుగా క్యాన్సర్ ను ప్రేరేపించడం గురించి ఏకాభిప్రాయం, సమర్థనతో కూడిన, శాస్త్రీయ ఆధారాలు ఇప్పటి వరకైతే లేవు. ఆందోళన ఎందుకంటే, అనేక హైబ్రిడ్ విత్తనాలు నిర్దిష్ట పురుగు మందుల ప్రతిఘటనను కూడా కలిగి ఉంటాయి. ఇది రైతులుఎక్కువ మోతాదు రసాయనాలను ఉపయోగించడానికి ప్రోత్సహిస్తుంది. ఈ పురుగు మందుల అవశేషాలు ఆహార పంటలలోకి ప్రవేశించి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణం అవుతాయి. ఈ విత్తనాల కంటే రసాయనాల నియంత్రణ పైనా, నిర్వహణ విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. రసాయన ఎరువులు, పురుగు మందుల మీద ఆధారపడటాన్ని తగ్గించడానికి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.

ఒక సవాలుతో కూడిన అవకాశం

చివరిగా, అమెరికాతో వ్యవసాయ ఒప్పందం భారతదేశానికి ఒక సవాలుతో కూడిన అవకాశంగా ఉంటుంది. హైబ్రిడ్ విత్తనాలపై ఆరోగ్య ప్రమాదాలు తరచుగా అతిశయోక్తి చేయబడినప్పటికీ, స్వదేశీ రైతులపై ఆర్థిక ప్రభావం, విదేశీ సరళరేఖలపై ఆధారపడటం గురించిన ఆందోళనలు ఉంటాయి. భారత ప్రభుత్వం రైతుల ఆర్థిక భద్రత, దేశం ఆహార సార్వభౌమాధికారాన్ని ప్రాధాన్యతగా పెట్టే విధానాలను రూపొందించాలి. స్వదేశీ వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, శాస్త్రీయ అంచనాను బలోపేతం చేయడం, రైతులకు సామాజిక ఆర్థిక భద్రతను అందించడం, వ్యవసాయానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. భారతదేశం అటువంటి ఒప్పందం ప్రయోజనాలను పొందగలదు. దాని సంభావ్య నష్టాలను తగ్గించగలదు. భారత వ్యవసాయం భవిష్యత్తు విదేశీ ఇన్‌పుట్స్ పై ఆధారపడి ఉండటంలో లేదు, బదులుగా దాని స్వంత సహజ వనరులు, జైవిక వైవిధ్యం, రైతుల జ్ఞానం పై ఆధారపడి ఉంటుంది.

(వ్యాస రచయిత సామాజిక, ఆర్థిక విశ్లేషకులు)

జాతి నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర




ముక్కామల జానకీరామ్
6305393291

గ్రంథాలయం అంటే పుస్తకాలు నిలువ చేసే గది కాదు. మస్తకాలకు పదును పెట్టే ఆయుధ నిధి. గ్రంథాలయాలు నడిచే దేవాలయాలు. జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని, శాస్త్ర సంపదను, వినూత్న ఆలోచనలు అందిస్తాయి. డా. ఎస్. ఆర్. రంగనాథన్ 'ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్' గా ప్రసిద్ధి పొందారు. 'ప్రజలకు గ్రంథాలయాలు సులభంగా ఉపయోగ పడే విధంగా ఉండాలి. అవి అందరికీ అందుబాటులో ఉండాలి. అందరూ పుస్తకాలను ఉపయోగించాలి. సమయాన్ని ఆదా చేయాలి' అని చెప్పారు. తెలంగాణలో వట్టికోట ఆల్వారు స్వామి 'గ్రంథాలయ పితామహుడిగా' పిలుస్తారు. వట్టికోట ఆళ్వార్ స్వామి 1915 నవంబర్ ఒకటిన నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం, చెరువు మాదారంలో జన్మించారు. వీరు సొంత డబ్బులతో అనేక పుస్తకాలను ముద్రించి వాటిని సైకిల్ పై పెట్టుకుని ఊరూరా తిరిగి ప్రజలచే పుస్తకాలను చదివించేవారు. అలా ప్రజలు మెల్లమెల్లగా చదవడానికి అలవాటు పడ్డారు. మీరు సేకరించిన వేలాది పుస్తకాలతో హైదరాబాద్ లో చిక్కడపల్లిలో సిటీ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటైంది. తెలంగాణ ప్రభుత్వం దీనికి 'వట్టికోట ఆళ్వార్ స్వామి సిటీ సెంట్రల్ లైబ్రరీ' అని పేరు పెట్టింది. ఇది తెలంగాణలో ముఖ్యమైన గ్రంథాలయం. వట్టికోట సేకరించిన, రాసిన పుస్తకాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చైతన్యం వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అతని పుస్తకాలు, ఆలోచనలు ఎంతో ప్రేరణ, చైతన్యాన్ని ప్రజలలో నింపాయి.

తెలంగాణలో మొదటి గ్రంథాలయం

తెలంగాణలో మొదటి గ్రంథాలయం హైదరాబాద్ స్టేట్ సెంట్రల్ లైబ్రరీని అసఫ్ జాహీల కాలంలో అఫ్జల్ గంజ్ వద్ద 1891లో ఏర్పాటు చేశారు. దీనిని మొదటగా జూబ్లీహాల్ లైబ్రరీగా పిలిచేవారు. కాలక్రమేణా సిటీ సెంట్రల్ లైబ్రరీగా మారింది. 1918 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో స్థాపించబడింది. ఆ లైబ్రరీకి 1963 ఆగస్టు 3న అప్పటి భారత దేశ అధ్యక్షుడు డా. రాధాకృష్ణన్ ప్రస్తుతం ఉన్న భవనాన్ని ప్రారంభించారు. ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ ఎంతోమంది నాయకులను, గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను, రాజకీయ నాయకులను, ప్రొఫెసర్స్ ను, వ్యాపార దిగ్గజాలను మనకు అందించింది. ఈ లైబ్రరీలో ఐదు లక్షలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. చరిత్ర, కళలు, సాహిత్యం, సంస్కృతి, వ్యవసాయం, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఏఐ, రోబోటిక్స్ మొదలైన పుస్తకాలు ఉన్నాయి. ఎంతో మంది విద్యార్థులకు అమ్మ ఒడిలా నిలిచింది. ఈ లైబ్రరీలో చదువుకున్న విద్యార్థులు గొప్ప గొప్ప స్థానాలలో ఉన్నారు. ఈ గ్రంథాలయాలే కాకుండా జిల్లా, మండల కేంద్రాలలో అనేక గ్రంథాలయాలు నడుస్తు



న్నాయి. అక్కడ ఉన్న పుస్తకాలను నిరుద్యోగులు వినియోగించుకొని ఎంతోమంది ఉద్యోగాలను సంపాదించారు.

ఉద్యమాలలో గ్రంథాలయాల పాత్ర

గ్రంథాలయాలు సామాజిక మార్పుకు, చైతన్యానికి దోహదపడతాయి. ప్రజా ఉద్యమాలను నడిపించిన ఘనత గ్రంథాలయాలకు ఉన్నది. గ్రంథాలయాలు చైతన్యం, విద్య, పోరాట సిద్ధాంతాల వ్యాప్తికి నిలయాలు. ప్రజలలో ఉత్తేజాన్ని నింపి రాజకీయ, ఆర్థిక సమస్యలపై చర్చా వేదికలుగా నిలిచాయి. స్వాతంత్ర్యోద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో అనేకమంది నాయకులకు, విద్యార్థి నాయకులకు, ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు ఒక ఊతంగా నిలిచాయి ఈ గ్రంథాలయాలు. వీరంతా పుస్తకాలను గ్రామ, మండల స్థాయికి తీసుకెళ్లి ప్రజలచే చదివించారు. గ్రామాలలో 'పఠన పాఠశాల'లను స్థాపించారు. దీనితో ప్రజలలో అక్షరాస్యత పెరిగి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ గ్రంథాలయాలు వ్యూహాత్మక ఆలోచనలను ఇస్తాయి. హక్కుల కోసం నిలబడే జ్ఞానాన్ని అందిస్తాయి. పోరాడే తత్వాన్ని నేర్పుతాయి. నక్కలగుట్ట, సిరిసిల్ల, జగిత్యాల, ఆర్మూర్, నల్లగొండ, మునగాల, కోదాడ, నడిగూడెం లాంటి మరికొన్ని ప్రాంతాలలో అనేక ప్రజా గ్రంథాలయాలు స్థాపించబడ్డాయి. తెలంగాణ మలిదశ పోరాటంలో గ్రంథాలయాల పాత్ర వినలేనిది. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలలో ఉండే విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను అవపోసన చేసి మన చరిత్రను అవగాహన చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. పుస్తకాలను విద్యార్థుల చదివి చైతన్య స్ఫూర్తిని పొందారు. అందుకే గ్రంథాలయాలు సమాజ నిర్మాణాగత సంస్థలు. మార్గ నిర్దేశం చేసే మాతృ నిలయాలు.

యువత, పిల్లలు వినియోగించుకోకపోవడం

ఇంతటి ఘనత కలిగిన గ్రంథాలయాలలో ఉన్న పుస్తక భాండాగారాన్ని యువత, పిల్లలు వినియోగించుకోకపోవడం చాలా బాధాకరం. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులలో పుస్తక పఠనం తగ్గిపోయింది. పెద్దలు సైతం యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్ స్టా లో రీల్స్ చూస్తూ కాలాన్ని వృథాగా గడిపేస్తున్నారు. చేతిలోకి ఒక పుస్తకాన్ని తీసుకొని చదివితే ఆ జ్ఞానం నేరుగా మెదళ్లలోకి చొచ్చుకొని వెళ్తుంది. అది ఎప్పటికీ గుర్తుంటుంది అని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు చెప్పారు. మనిషి శరీరానికి వ్యాయామం ఎంత అవసరమో, మన మెదడుకు పుస్తక పఠనం అంతే అవసరం. పఠనంతో ఆలోచన శక్తి, మేధోమదనం జరిగి అవగాహన పెరుగుతుంది. ఇటు ప్రతి పుస్తకం ఓ కొత్త ప్రపంచాన్ని చూపెడుతుంది. పుస్తకాన్ని పిల్లలు చదువుతూ వారు ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్నలకు జవాబు కోసం వెతుకుతారు. చదివినదాన్ని అవగాహన చేసుకుంటారు. ఊహిస్తారు. సమస్యలను పరిష్కరిస్తారు. అర్థం చేసుకుంటారు. చదవడం వల్ల పిల్లలలో మూర్తిమత్వ వికాసం పెంపొందుతుంది. ఇది జ్ఞానాత్మకత ఆలోచనను పిల్లలలో పెంచుతుంది. బాల్యం నుండే పిల్లలకు పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలి. పుస్తకాల విలువలను వారికి విడమర్చి చెప్పాలి. చిన్నచిన్న కథలను చదివి వినిపించాలి. దీనివల్ల పిల్లలలో ఏకాగ్రత అలవడుతుంది. పిల్లలకు అందుబాటులో రంగురంగుల బొమ్మల పుస్తకాలు, పక్షుల, జంతువుల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కొంతైనా బాల్యం పుస్తకం పఠనం వైపు మల్లుతుంది అనడంలో సందేహం లేదు. చదువుదాం. అవగాహన చేసుకుందాం. పుస్తక జ్ఞానాన్ని పెంపొందించుకుందాం. మన పిల్లల చేత చదివిద్దాము.

(నవంబర్ 14 -– 20 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు) (వ్యాస రచయిత బాల సాహితీవేత్త)

పులి సంరక్షణ సామాజిక బాధ్యత



రామకిష్టయ్య సంగనభట్ల
9440595494

జంతురాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేండ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులుల మనగడ ప్రశ్నార్థకంగా మారింది. పెద్ద పులులను భవిష్యత్ తరాలు ఇక జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18న భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు.

పర్యావరణ సమతుల్యం

పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినది. పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారతదేశంలోనే ఉన్నాయి. పూర్వం పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది. వేటాడటానికి, స్మగ్లింగ్ చేయటానికి పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధ గుణాలు వున్నాయి అని నమ్ముతారు.

అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం



అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, వేట కారణంగా పులుల సంఖ్య 2010లో 3,200కు తగ్గిపోయింది. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్ష దాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారత్ మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేండ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. పులులు గతంలో దట్టమైన అరణ్యాలలోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి.

(వ్యాస రచయిత సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula
@gmail.com

ప్రాంతీయం






ప్రతిపక్షం ఎఫెక్ట్.. అక్రమ కట్టడాల కూల్చివేత

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, నవంబర్ 17: దేవర్ యంజాల్ దేవదాయ శాఖ భూములలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని ప్రతిపక్షం పత్రికలో సోమవారం వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ జ్యోతి సోమవారం యంజాల్ దేవదాయ శాఖ భూములలో అక్రమ కట్టడాలను టీపిఓ తో కలిసి కూల్చివేశారు. ఈ భూములలో ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిద్రమత్తులో ఉండే మున్సిపల్ కమిషనర్ ను మేల్కొ పెట్టినందుకు తుంకుంట మున్సిపాలిటీ పట్టణ ప్రజలు ప్రతిపక్షం పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్తలు వచ్చినందుకు అధికారులు తూతూ మాంత్రంగా కూల్చుతున్నారా, మళ్ళీ ఇలాంటివి పునరుద్ధరణ అవుతాయా వేచి చూడాల్సిందేనని అనే కోణంలో పట్టణ ప్రజలు ఆలోచిస్తున్నారు. కమిషనర్ జ్యోతి గారు ఈ భూములలో కొందరు అక్రమార్కులు షెడ్డులను నిర్మించుకొని మున్సిపల్ నుండి ఇంటి నెంబర్లు కూడా జారీ చేసుకున్నారని, మున్సిపల్ కమిషనర్ జ్యోతి దృష్టి సారించి రద్దు చేయాలని ప్రజలు కోరారు.

సంధ్యా శ్రీధర్రావు అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు

- రహదారులకు అడ్డంగా నిర్మించిన భవనాల కూల్చివేత
- హైకోర్టు ఆదేశాలమేరకు రహదారులను పునరుద్ధరించిన హైడ్రా
- రహదారుల పునరుద్ధరణతో ఊపిరి పీల్చుకున్న ప్లాట్ యజమానులు



ప్రతిపక్షం, సిటీ బ్యూరో ,నవంబర్ 17: శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి ప్రధాన రహదారికి ఆనుకుని సంధ్యా శ్రీధరరావు నిర్మించిన పలు అక్రమ కట్టడాలను సోమవారం హైడ్రా కూల్చివేసింది. ఫెర్టిలై జర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ (ఎఫ్సీఐ) లే ఔట్లో రహదారులు, పార్కులను పట్టించుకోకుండా..చేపట్టిన నిర్మాణాలపై హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం హైడ్రా ఈ చర్యలుతీసుకుంది. 40 ఫీట్ల రహదారిపై అడ్డంగా ఐరన్ ఫ్రేమ్తో నిర్మించిన 5 అంతస్తుల భవనాన్ని తొలగించి రహదారిని క్లీయర్ చేసింది. అలాగే 40 ఫీట్ల రహదారిని పట్టించుకోకుండా.. నిర్మించిన మ్యాంగో ఫుడ్ కోర్టును కూడా తొలగించింది. మరో చోట 40 ఫీట్ రహదారిపై నిర్మించిన యూనో ఫుడ్ కోర్టును కూడా తొలగించి.. మార్గం సుగమం చేసింది. 40 ఫీట్ల రహదారిని కలిపేసి నిర్మించిన పెట్రోల్ బంక్ను కూడా పాక్షికంగా తొలగించింది. రెండు చోట్ల 25 ఫీట్ల రహదారులపై ఏర్పాటు చేసిన 40 వరకూ ఉన్న ఫుడ్ కంటైనర్లతో పాటు చైనా ఫుడ్ కోర్టులను తొలగించి మార్గాలను క్లియర్ చేసింది. 40 ఫీట్ల రహదారి పైకి జరిగి నిర్మించిన ఆసుపత్రి భవనం సెల్లార్ ర్యాంపులను హైడ్రా సోమవారం తొలగించింది. ఇలా మొత్తమ్మీద 7 చోట్ల రహదారులను ఆక్రమించి నిర్మించిన పలు కట్టడాలను తొలగించింది. రహదారుల హద్దులను నిర్ధారించింది. హైకోర్టు ఆదేశాల మేరకు లే ఔట్లోని రహదారులను హైడ్రా పునరుద్ధరించడంతో అక్కడి ప్లాట్ యజమానులు హర్షం వ్యక్తం చేశారు.

హైకోర్టు ఆదేశాలమేరకు

గచ్చిబౌలిలోని ఎఫ్సీఐ (ఫెర్టిలై జర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ) లే ఔట్లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలను హైకోర్టు మంగళవారం తప్పు పట్టింది. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్గా పరిగణించింది. మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లేఔట్లో 162 వరకూ ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు నావనే ఉద్దేశంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. ఒకసారి లే ఔట్ వేస్తే.. అదే కొనసాగుతుందని స్పష్టం చేసింది. గతంలో ఆక్రమణలు తొలగించడంపై సంధ్యాశ్రీధరరావు హైకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఇదే కేసులో బాధిత ప్లాట్ యజమానులు కూడా కోర్టుకు వారి గోడును విన్నవించుకున్నారు. ఎక్కువ ప్లాట్లు తనవే ఉన్నాయని.. లే ఔట్లోని రహదారులు, ఆ పక్కనే ఉన్న తమ ప్లాట్లు, పార్కులు సరిహద్దులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేమని అడిగితే తమపై దాడి చేసేవారని కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో వెంటనే రహదారులను పునరుద్ధరించాలని కోర్టు పేర్కొంది. దీంతో సంధ్యా శ్రీధర్ రావు ఆక్రమణలపై హైడ్రా చర్యలు తీసుకుంది.



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

ప్రతిపక్షం, ఉప్పల్ ,నవంబర్ 17 : ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలసి బ్యాంక్ కాలనీ,రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల లో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఈఈ హరిలాల్ ,డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, పల్లె వేణు గౌడ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్, చిన్న,బ్యాంక్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు గఫూర్ ,జివిస్ సందీప్ భూషణ్, వెంకటేశ్వరరావు, బాలా గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి, భాస్కరరావు, సత్యనారాయణ, గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



యాదవ సంఘం అధ్యక్షుడిగా

నర్సింగ్ యాదవ్

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, నవంబర్ 17: యాదవుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్ అన్నారు. ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడిగా ఉనిగొర్ల నర్సింగ్ యాదవ్ ను, ఉపాధ్యక్షుడు అనిల్ యాదవ్, సెక్రటరీ సంపత్ యాదవ్, జాయింట్ సెక్రటరీ మురళీ యాదవ్, క్యాషియర్ పెంజర్ల మహేష్ యాదవ్, కమిటీ సభ్యులుగా మోహన్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గోపాల్ యాదవ్, నాగేష్ యాదవ్, చంద్రయ్య యాదవ్, నాగమల్లయ్య యాదవ్, శంకరయ్య యాదవ్, రాము యాదవ్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్ తపాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాడాలి

- ఎంపీ ఈటల రాజేంబర్



ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, నవంబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండు సంవత్సరాలు పూర్తియ్యిందని, హైటెక్ సిటీ ఫ్లైఓవర్ ల మీద తిరిగేటప్పుడు లండన్ న్యూయార్క్ లాగా కనిపిస్తుందని, కానీ బస్తీలు, కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో పరిస్థితి దుర్భరంగా ఉందని మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జిల్లా అభిరుద్ధి పై ఈటల రాజేందర్ సోమవారం విలేఖరుల సమావేదాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు కనెక్షన్లు, డ్రైనేజీ, రోడ్లు, సీసీ కెమెరాలు లేవని, రెండేళ్లలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు సంబంధించి ఒక్క రివ్యూ కూడా మంత్రులు నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేనే స్వయంగా శ్రీధర్ బాబు ఇంటికి వెళ్లి రైల్వే, స్థానిక సమస్యల మీద అర్జీలు పెట్టానని తెలిపారు. డబుల్ బెడ్ రూం కోసం నేను సచివాలయానికి వెళ్ళి మంత్రిని కలిశా తప్ప రివ్యూలు మాత్రం లేవని మండి పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గానికి గతంలో ఎంపీగా పనిచేశారని, అభివృద్ధి కోసం పట్టించుకోవాలని తెలిపారు. దేశం మొత్తంలోనే అత్యధిక జనాభా కలిగిన ఈ నియోజకవర్గంలో మొత్తం 40 లక్షల ఓట్లు ఉంటాయాని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లలో మంచినీటి కనెక్షన్లు లేవు, లిఫ్టులు లేవు, ముసలివాళ్ళు పైకి ఎలా వెళతారో కొంచం కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని తెలిపారు. మురారిపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల సమస్యలు పరిష్కరించండని 9 నెలల క్రితం అర్జీలు పెట్టానని, కానీ ఇప్పటి వరకు దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రికి స్వయంగా వివరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. పెండింగ్ లో ఉన్న.డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే పంచాలని డిమాండ్ చేశారు. మీరు ఇవ్వకపోతే పేదలే వాటిని ఆక్కుపై చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉచిత బస్సుకు వ్యతిరేకం కాదని, కానీ దీనివల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, వారిపై విపరీతమైన చలాన్లు రాస్తున్నారని ప్రభుత్వం వారిపై వేసే చాలాన్లను ఆపాలని డిమాండ్ చేశారు.ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లేదు కానీ చాలాన్ల మీద దృష్టి పెడుతున్నారని, ఇలా చేస్తే ప్రజల శాపనార్థాలు తాకుతాయని తెలిపారు. హైడ్రా గాజుల రామారంలో వడ్డెర వాళ్లు వేసుకున్న చిన్న చిన్న గుడిసెలు కూల్చారని, కోర్టులు మొట్టికాయ వేసినా పట్టించుకోవడం లేదని బడా బాబుల కబ్జాలు కూల్చండి తప్ప పేదల గుడిసెలు కూల్చడం సరికాదని తెలిపారు. వీటన్నింటిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. లేదంటే నేను స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి వీటిమీద దరఖాస్తు పెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఇష్టారాజ్యంగా ఆక్రమణలు

- హైడ్రా ప్రజావాణికి 52 ఫిర్యాదులు .. హైడ్రా కమిషనర్ రంగనాథ్

ప్రతిపక్షం, సిటీబ్యూరో, నవంబర్ 17: నగరంలో ఎలా అనువుగా ఉంటే అలా కబ్జాలకు పాల్పడుతున్నారు. డెడ్ ఎండ్ కాలనీ అయితే.. ఆ మర్గాన్ని కబ్జా చేసేయడం, పాత లే ఔట్ లలో హద్దులు చెరిపేసి పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణ.. ఇలా అనేక ఫిర్యాదులు నగరం నలుమూలల నుంచి హైడ్రాకు అందుతున్నాయి. ఆఖరుకు ఆలయాలకు ఉద్దేశించిన స్థలాలు, పుణ్య స్నానాలు ఆచరించడానికి ఉద్దేశించిన కోనేరును కూడా కబ్జా చేసేస్తున్నారంటూ జగద్గిరిగుట్టలోని శ్రీ గోవిందరాజు స్వామి దేవస్థానం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కూకట్పల్లి ఎల్లమ్మబండ వద్ద ఉన్న ఎల్లమ్మకుంటలోకి ప్రగతినగర్ మురుగంతా వచ్చి చేరుతోందని కాలువ మళ్లింపు పనులు త్వరగా జరిగేలా చూడడంతో పాటు.. కుంట ఆక్రమణలను కూడా తొలగించాలని అక్కడి నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. శంషాబాద్ విలేజ్, ఆర్ ఆర్ నగర్ అయ్యప్ప కాలనీలోని సర్వే నంబరు 748, 749లో పార్కుతో పాటు.. ప్రజావసరాలకు కేటాయించిన 4794 గజాల స్థలం కబ్జాకు గురైందని అక్కడి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఇలా నగరం నలుమూలల నుంచి సోమవారం ప్రజావాణికి మొత్తం 52 ఫిర్యాదులు అందాయి. వీటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.



దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుంది

- షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల స్పష్టీకరణ

ప్రతిపక్షం, షాద్ నగర్, నవంబర్ 17: ఎల్లంపల్లి గ్రామ దళిత యువకుడు రాజశేఖర్ హత్య ఘటనలో దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని కాంగ్రెస్ గిరిజన రాష్ట్ర కో ఆర్డినేటర్ పి రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజశేఖర్ హత్య ఘటనలో కొందరు మాట్లాడుతున్న తీరు సమంజసంగా లేదని ఆక్షేపించారు. విచారణలో పోలీసు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సంఘటన గురించి ఆరా తీశారని, బాధితులకు న్యాయం జరిగేందుకు వారి పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు. జరిగిన సంఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కుల దురహంకార కుమ్ములాటలో బందీలు కావడం సరైన చర్య కాదని, సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందన్నారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ప్రతిపక్షం. ప్రతినిధి. మేడ్చల్, నవంబర్ 17: అయ్యప్ప భక్తులందరూ క్షేమంగా ఉండాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో అయ్యప్ప భక్తులు మహా పడి పూజను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్లారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వాహంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు



పీడీఎస్ యూ నూతన కమిటీ ఎన్నిక

ప్రతిపక్షం, చెవెళ్ల, నవంబర్ 17: చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని సోమవారం అంబేద్కర్ భవన్ లో ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. విప్లవ విద్యార్థి ఉద్యమంలో పిడిఎస్ యు చెదిరిపోని చరిత్ర లిఖించిందని ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని నేడు దేశ వ్యాప్తమై పిడిఎస్ యు అర్థ శతాబ్దం కి పైగా విద్యార్థుల గొంతుకగా పనిచేస్తూ ఉజ్వలమైన చరిత్రను సృష్టించింది, అని పిడిఎస్ యు ని మొదట్లోనె అంతమొందించాలని చూసిన మతోన్మాద చాందసవాదులకు పాలక వర్గాలకు సింహ స్వప్నమైంది. పి.డి.ఎస్.యు కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మాత్రమే పరిమితం కాకుండా నిరుద్యోగ మహిళ,రైతంగా కార్మిక ఉద్యమాలకు బాసటగా నిలిచిందని అన్నారు. పి.డి.ఎస్.యు సమాజానికి అవసరమైన ఎంతో మంది గొప్ప డాక్టర్లను న్యాయవాదులను టీచర్లను ప్రొఫెసర్లను ఇంజనీర్లను ప్రజా ఉద్యమ నాయకులను రాజకీయ నాయకులను సృష్టించి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యిందని అన్నారు. 50 సంవత్సరాలుగా విద్యార్థుల గొంతుకగా నిలుస్తూ నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశిలా పోరాటాలు చేస్తూ పిడిఎస్ యు శాస్త్రీయ విద్య, సమ సమాజం నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం కృషి చేస్తూ విద్యార్థులను కూడా గట్టి ఉద్యమిస్తుంది. అని అన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమ క్రమంలో రాజ్యం పోలీసులు ఎంతటి నిర్బంధం ప్రయోగించిన జైలు నిర్బంధాలను సైతం ఎదుర్కొని కత్తుల వంతెన పై క వత్తు చేస్తుంది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ, అధ్యక్షుడుగా బొజ్జి శ్రీకాంత్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మ్యాతరి అశోక్ ఉపాధ్యక్షుడిగా అజయ్, సహాయ కార్యదర్శిగా రఘుపతి, కోశాధికారి గా హరీశ్వర్ పిడిఎస్ యు నాయకులు జైపాల్ రాజు సాయిరాం టింకు తదితరులు ఉన్నారు.



ఐబొమ్మ, బప్పం సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్పోలీసులు అరెస్టు చేయడం, అతనితోనే వాటిని మూయించడం స్వాగతించదగ్గ పరిణామం. పైరసీతో చిత్ర పరిశ్రమ నష్టపోతోంది. మూవీ విడుదలే ఒక మహాయజ్ఞంగా మారిన తరుణంలో పైరసీని కట్టడి చేయడం సాధ్యం కావట్లేదు. సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో కదలిక తీసుకువచ్చింది. ఆయన తీసుకుంటున్న చర్యలు భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి.

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్



వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత వెంటనే పరిష్కారంచూపాలి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17 : ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు వినే కార్యక్రమంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలపాలని ,వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత ,వెంటనే పరిష్కారం చూపాలని పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు . సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 దరఖాస్తుల అందాయని తెలిపారు . ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతిపత్రాలు అధికారులతో కలిసి స్వీకరించారు . రెవెన్యూ , పంచాయతీరాజ్ , సంక్షేమ పథకాల అర్హత, మున్సిపల్ సమస్యలు వంటి అనేక అంశాలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రజలు నేరుగా అధికారులను కలుసుకొని తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించడం వల్ల పారదర్శక పరిపాలనకు తోడ్పడుతోందని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని, పేర్కొన్నారు . కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు , సిబ్బంది చురుకుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు .





భక్తులతో కిక్కిరిసి పోతున్న కీసర గుట్ట

ప్రకతిపక్షం. ప్రతినిధి. కీసర, నవంబర్ 17: కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు.గర్భాలయంలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేస్తున్న భక్తులు.అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో కార్తిక దీపాలు వెలిగిస్తున్న భక్తులు.అలాగే ఆలయం బయట ఉన్న శివలింగాలకు కూడా ప్రత్యేక అభిషేకాలు చేసుకుంటున్న భక్తులు.కీసర గుట్టలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో పోలీస్ వారు క్యూ లైన్ వద్ద ఉండి రద్దీని క్లియర్ చేస్తున్నారు.క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచి నీళ్ళ ప్యాకెట్లను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

కీసర గుట్ట ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో శ్రీ మత శ్రీ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మృత్యుంజయ హోమం సాయంత్రం శివ పార్వతి కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో నుండి వచ్చిన దంపతులు పాల్గొన్నారు.భాగ్య నగరం నుండి వచ్చి కీసర గుట్టలో ఉన్న శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్న అనంతరం లక్ష దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.



కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరీ యాజమాన్యం

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17: కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తు కార్మిక వ్యతిరేక విధానాలకు బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వాటర్ కంపెనీ యాజమాన్యం పాల్పడుతుందని ఐడిఏ పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు. ఐడిఏ పాశమైలారం లోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ చట్టబద్ధంగా కార్మికులు యూనియన్ పెట్టుకున్నందుకు అక్రమంగా సస్పెండ్ చార్జిషీట్ లు ఇస్తూ వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. సస్పెండ్ చేసిన కార్మికులను బేషరతుగా తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని అన్నారు. వాటర్ కంపెనీలో కార్మికులు వాటర్ తాగితే జరిమానా వేస్తారా అని ప్రశ్నించారు.. కనీస సౌకర్యాలు తాగునీరు మూత్రశాలలు క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ రెస్ట్ రూమ్ కల్పించ వలసిన బాధ్యత యాజమాన్యం ది కాదని ప్రశ్నించారు. 12 గంటల డ్యూటీ చేయించుకొని పోటీ డబ్బులు ఇవ్వక పోవడం నేరం కాదా? అన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తు కార్మికులకు వ్యతిరేక విధానాలు యాజమాన్యం అవలంబిస్తుందని అన్నారు. కార్మిక శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ ఫ్యాక్టరీస్ అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు బిస్లరి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు ట్రెజరర్ నవీన్ జాయింట్ సెక్రెటరీ అజయ్ కమిటీ సభ్యులు రాము పాల్గొన్నారు.

జాతీయ పరుగు పందెంకు

వైష్ణవి ఎంపిక

ప్రతిపక్షం, మొయినాబాద్, నవంబర్ 17 : జాతీయస్థాయిలో పరుగు పందెంలో పాల్గొనుటకు చేవెళ్ల సాంఘిక సంక్షేమల పాఠశాల విద్యార్థిని వైష్ణవి 9వ తరగతి హండ్రెడ్ మీటర్స్ పరుగు పందెం లో 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక ఇవ్వడం జరిగింది .ఈ అమ్మాయి తో పాటుగా ఐశ్వర్య ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అమ్మాయి కూడా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం హర్షనీయం అని ప్రిన్సిపల్ మాలతి తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... చేవెళ్ల గురుకుల విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా విజయం పొందాలని వారి కృషి ఎంతో అభినందనీయమని వారిని ప్రశంసించారు. ఉపాధ్యాయులు అధ్యాపకులు పాఠశాల యాజమాన్యం అందరూ కూడా విద్యార్థి వైష్ణవి మరియు ఐశ్వర్యాలను జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



శామీర్ పేటలో చైన్ స్నాచింగ్

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, నవంబర్ 17: మహిళ మేడలోంచి గుర్తు తెలియని దుండగులు చైన్ స్నాచింగ్ చేసి ఫరారైనా సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధి తుంకుంట మున్సిపాలిటీకి చెందిన మల్కారం జమున (45) సోమవారం ఉదయం పాఠశాలలో వైద్య సర్టిఫికెట్ సమర్పించడానికి బయలుదేరింది. ఓల్డ్ కైసర్ జిమ్ వద్ద చేరుకున్న సమయంలో వెనుకనుండి ఇద్దరు గుర్తు తెలియని దుండగులు బైకుపై వచ్చి ఆమె మేడలో నుండి సుమారు 4 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాకెళ్లారు. కేసు నమోదు చేసుకొని నిందితులను పట్టుకోవడానికి బృదాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేయదుతున్నామని సీఐ శ్రీనాథ్ తెలిపారు



భక్తి శ్రద్ధలతో కార్తిక మాసం పూజలు

ప్రతిపక్షం, మొయినాబాద్, నవంబర్ 17 : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.శివ నామస్మరణలతో ఆలయాలు మార్మోగుతున్నాయి. ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.



పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17 : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. వారి అధ్వర్యంలో గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మి, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





నందారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17 : అమీన్పూర్ పట్టణ పరిధిలో బీరంగూడ మల్లికార్జున హిల్స్‌లో నందారం నరసింహ గౌడ్, రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 14వ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా నిర్వహించారు. కన్నె స్వామి నందారం భరత్ గౌడ్, సందీప్ గౌడ్ సాన్నిధ్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, అయ్యప్ప భక్తులు వేల సంఖ్యలో పాల్గొని దేవాలయ ప్రాంగణాన్ని నిండా పూరించారు.కార్యక్రమంలో భాగంగా సంగీత విభావరి గంగాపుత్ర నర్సింగ్ రావు వారి బృందం ఆలపించిన భక్తిరస గానాలు భక్తులను మైమరిపించాయి.అనంతరం నిర్వహించిన మహా పడిపూజలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు .ఈ కార్యక్రమానికి పలు పార్టీల రాజకీయ నాయకులు,



స్థానిక గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థులు పఠనా శక్తిని పెంపొందించుకోవాలి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17 : విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించుకోవాలని పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నంది పురస్కార అవార్డుల మాజీ జూరీ సభ్యులు సీనియర్ లైబ్రేరియన్ వారాల ఆనంద్ విద్యార్థులకు సూచించారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరులో గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలకు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జ్యూరీ సభ్యులు (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది పురస్కార అవార్డులు) మాట్లాడుతూ విద్యార్థులు సమాచార సేకరణ కోసం ఆధునికత పద్ధతులు ఇంటర్నెట్లు గాని మరియు ఆన్లైన్ సిస్టం ద్వారా గాని వాడుకొని సమాచారాన్ని సేకరించినప్పటికీ పుస్తక పఠనం ద్వారా సమాచార సేకరణ విద్యార్థికి పుస్తకాల పట్ల పఠనా శక్తి పెంపొందించబడుతుందని మరియు వివిధ భాషల్లో సాహిత్య అభివృద్ధి కలుగుతుందని సూచించారు. విద్యార్థులు పుస్తక పరిజ్ఞానం ద్వారా రైటింగ్ నైపుణ్యం పెంపొందించబడుతుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి కనీసం వారానికి రెండు రోజులు కళాశాల గ్రంథాలయంలో రీడింగ్ క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా యువత మానవ



విలువలు మానవతా దృక్పథం అలవర్చుకోవాలని కష్టపడే మనస్తత్వం ద్వారా భవిష్యత్తులో సంపూర్ణ మూర్తిమత్వం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దబడతారని సూచించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్ విద్యార్థులకు కళాశాలలో ఉండే గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని ప్రతిరోజు దినపత్రికలను అన్ని భాషల్లో చదవాలని, సామాజిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి డాక్టర్ జె విమల సమన్వయకర్తగా వ్యవహరించగా కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నోముల యోగి బాబు డాక్టర్ పూనమ్ కుమారి, డాక్టర్ బి.వి రమణి, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ షరీఫ్, డాక్టర్ కరుణ, డాక్టర్ శివదీప్తి మరియు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



అర్హులైన రైతులు చనిపోతే వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి. ఎన్పీసీఐలో ఇన్‌యాక్టివ్‌గా ఉన్న అకౌంట్లను యాక్టివేట్ చేయాలి. ఈ దిశగా రైతులకు అవగాహన కల్పించాలి. అలాగే ఈ స్కీమ్‌కు అర్హత ఉన్న వారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలి.

- ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రాంతీయం

కొమురవెల్లి మల్లన్న కల్యాణం..,

జాతరను వైభవంగా నిర్వహించాలి

- **రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**
- **అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్**



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, నవంబర్ 17: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని కొమురవెల్లి మల్లన్న స్వామివారి కల్యాణం, జాతరలను తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పటిష్ట కార్యాచరణతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లోని దేవాదాయ శాఖ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి సురేఖ, సమావేశం ప్రారంభానికి ముందు మల్లన్న జాతర, కల్యాణం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్‌తో పాటు ఆర్టీసీ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, అగ్నిమాపక, ఎక్సైజ్ వంటి శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. గత సంవత్సరం జాతర, కల్యాణ నిర్వహణలో ఎదురైన సమస్యలను పరిగణలోకి తీసుకుని ఈసారి మరింత కచ్చితత్వంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. డిసెంబర్ 14న ఉదయం 10.45 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామివారి కల్యాణం, అలాగే జనవరి 18 నుంచి మార్చి 16 వరకు 10 వారాలపాటు జాతరను నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శనం, కల్యాణ వీక్షణం, తిరుగు ప్రయాణం సజావుగా సాగేందుకు పోలీస్, వైద్య, విద్యుత్, ఆర్టీసీ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ సహా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్‌కు ఆమె సూచించారు. మంత్రి, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మల కిరీటాల పనులపై వివరాలు తెలుసుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అదనపు బస్సులు నడపాలని సూచించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్నందున చలువ పందిళ్లు, నడకమార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు-వికలాంగులు-గర్భిణులకు బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. జాతరలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని మంత్రి స్పష్టం చేశారు. జాతర రోజుల్లో సాయంత్రం ఒగ్గుకథ వంటి జానపద కళారూపాల ప్రదర్శనలు నిర్వహించాల్సిందిగా సాంస్కృతిక శాఖకు కలెక్టర్ ద్వారా సూచించారు. గుండె సంబంధిత సమస్యలున్న భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున డాక్టర్లు, పారామెడికల్ టీంలను సీపీఆర్‌కు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కుషాల్కర్, ఆర్డీవో సదానందం, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తి, డిపిఓ విజయ్ కుమార్, విద్యుత్ శాఖ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ అధికారులతో సహా అనేక మంది పాల్గొన్నారు.

ప్రతి శనివారం 'పోలీస్ కమిషనర్ తో ఫోన్ ఇన్'

- **సీపీ విజయ్ కుమార్ వెల్లడి**



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, నవంబర్ 17: ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి శనివారం 'పోలీస్ కమిషనర్ తో ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు అని అన్నారు. ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందనీ, పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరారు. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుందనీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు జరుగుతుందని, ప్రజలు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చు అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు కవిత 'బీ' టీమ్

- **నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు**



ప్రతిపక్షం, గజ్వేల్, నవంబర్ 17: బీజేపీ, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మెప్పు పొందడానికి బీఆర్ఎస్ పార్టీపై, కేటీఆర్, హరీష్ రావు లపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేస్తున్న ఆరోపణలు తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టే విధంగా ఉన్నాయని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమ నేత కేసీఆర్ కుటుంబం నుండి వచ్చినందుకు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కవితకు గౌరవప్రదమైన పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. కానీ నేడు కవిత చేస్తున్న రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక మంత్రులు చేస్తున్న అవినీతి అక్రమాలపై పోరాడకుండా, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీయడం చేతకాక తన రాజకీయాలబ్ధికోసం కాంగ్రెస్, బీజేపీలతో కుమ్మక్కై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలపై పసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీరు చేస్తున్న రాజకీయాలను గమనిస్తున్నారని త్వరలో తమకు గుణపాఠం చెబుతారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంగా ఎదగాలంటే సొంత పార్టీ పెట్టుకుని, ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల మన్నలతో గుర్తింపు పొందాలని, ఎదుటివారి ఆత్మగౌరవాన్ని కించపరిచి ఎదగాలనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.



జర్నలిస్టు పరమేశ్వర్ కు ఎంపీ పరామర్శ

ప్రతిపక్షం, సిద్దిపేట, నవంబర్ 17: సీనియర్ జర్నలిస్టు జీకురు పరమేశ్వర్ తల్లి జీకురు లక్ష్మి ఇటీవల మరణించగా, ఈ సమాచారం తెలుసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు సోమవారం పుల్లూరు గ్రామానికి చేరుకుని పరమేశ్వర్ నివాసంలో ఆయనను పరామర్శించి, సంతాపం తెలిపారు. తల్లి కోల్పోయిన బాధలో ఉన్న పరమేశ్వర్‌ను ఎంపీ రఘునందన్ రావు ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఫొటో జర్నలిస్ట్ రమేష్ కు పరామర్శ

ఇటీవల చేర్యాల నుండి సిద్దిపేటకు వెళ్తున్న రిపోర్టర్ ఎర్ర రమేష్ (నర్సింహులు) లెనిన్ నగర్ సమీపంలో జరిగిన బైక్ ప్రమాదంలో జరిగింది. ఈ ప్రమాదంలో రమేష్ భార్య దురదృష్టవశాత్తు మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎంపీ రఘునందన్ రావు సోమవారం గంగాపురంలో రమేష్ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. కుటుంబాన్ని ధైర్యపరచి, అవసరమైన సహాయం అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజ్, వేణుగోపాల్, నాయకులు పాల్గొన్నారు.



మెదక్ ఎంపీడీవోగా లక్ష్మి బాధ్యతల స్వీకరణ

ప్రతిపక్షం, మెదక్ టౌన్, నవంబర్ 17: మెదక్ మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీవో) గా లక్ష్మి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.



కార్తీక పౌర్ణమి సందర్భంగా గంగా హారతి

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, నవంబర్ 17: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో దీపాలంకరణ కన్నుల పండుగగా కొనసాగింది. మంజీరా పరివాహక ప్రాంతంలో స్వయంభుగా వెలసిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ మండపంలో శివలింగ రూపంలో భక్తులు దీపాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ యోగ చంద్రశేఖర్ అర్చకులు శంకర్ శర్మ పార్థివ శర్మ సిబ్బంది భక్తులు సాయంకాల ప్రదోషకాల వేళలో దీపాలంకరణ సేవ, గంగాహారతి, ఆకాశదీపం నిర్వహించారు. అలాగే ఏడుపాయల గుహలో వున్న దుర్గామల్లేశ్వర స్వామికి అభిషేకం, అలంకరణ, హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



కౌమారదశలో మార్పుపై స్పెషల్ డ్రైవ్

- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ప్రతిపక్షం, మెదక్ టౌన్, నవంబర్ 17: రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు (14 నవంబర్ నుంచి 14 డిసెంబర్ వరకు) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన,ఆరోగ్యంపై అవగాహన, అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన,ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం,వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్నా కౌన్సెలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డి ఆర్డీఓ శ్రీనివాసరావు, సీఈవో ఎల్లయ్య, శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రామస్వామి మృతి పట్ల హరీష్ రావు సంతాపం

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, నవంబర్ 17: సిద్దిపేటకు చెందిన రిటైర్డ్ వార్డెన్, ఉమ్మడి మెదక్ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎటి రామస్వామి అకాల మృతి పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సంతాపాన్ని తెలిపారు. రామస్వామి ఎంతో సమాజ సేవకు నిరంతరం పాటుపడ్డారని, రామస్వామి ఉద్యోగాన్ని కూడా ఒక సామజిక బాధ్యతగా చేశారని, ఉమ్మడి మెదక్ జిల్లాలో మాదిగ ఉద్యోగ ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగులకు తాను అందించిన సేవలు మరువ లేవని అన్నారు. ఎంఆర్పీఎస్ తొలితరం ఉద్యమ నాయకుడిగ, దళిత సంఘాల ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామ స్వామి మృత దేహానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి పూల మాల వేసి నివాళ్లు అర్పించి బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



చదువుకునే వయసులో సమయాన్ని వృధా చేయవద్దు

- **పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**

ప్రతిపక్షం, నంగునూరు, నవంబర్ 17: చదువుకునే వయసులో విద్యార్థులు అనవసర విషయాలతో సమయాన్ని వృధా చేయవద్దని, శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయూపీఎస్)కు ప్రింటర్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సింగాభట్టు రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వరరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. పేద పిల్లల చదువు కోసం సహాయం చేయడంలో తాను ముందుంటానని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సింగాపట్టు రామరాజు మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందారం రవి, పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మదీనాలో జరిగిన ఈ ఘటనలో భారత పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సాధ్యమైనంత సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి. సౌదీ అధికారులతో సమీక్షిస్తున్నా.

- ప్రధాని నరేంద్ర మోదీ

వికసిత దేశంగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలి

- **సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత కోసం అహర్నిశలు పనిచేశారు**
- **జాతీయ ఐక్యత దినోత్సవంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, నవంబర్ 17: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమగ్రత, ఐక్యత కోసం అహర్నిశలు పనిచేశారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని సిద్దిపేటలో ఏక్తా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సాగిన ర్యాలీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు ప్రభుత్వ-ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సమయానికి భారత్‌లో 565 కు పైగా సంస్థానాలు ఉన్నప్పటికీ, అవన్నీ ఒకే దేశంగా నిలవాలని సర్దార్ పటేల్ పిలుపునిచ్చారని తెలిపారు. హైదరాబాద్, జమ్ము-కాశ్మీర్ వంటి కొన్ని రాజ్యాలు స్వతంత్ర్య దేశాలుగా కొనసాగాలని ప్రయత్నించినప్పటికీ, నిజాం నవాబుపై ఆపరేషన్ పోలో పేరుతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తరువాత హైదరాబాద్ 1948 సెప్టెంబర్ 15న అధికారికంగా భారతదేశంలో విలీనమైందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం సర్దార్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులకు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమైక్యతను భంగం చేసే ఎవరికైనా భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, దేశ ప్రజలు సంఘటితంగా ముందుకు సాగి 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన మార్గనిర్దేశకంగా నిలబెట్టాలని ఎంపీ పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యాలను సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశాన్ని బలమైన సమైక్య భారతంగా తీర్చిదిద్దిన మహనీయుడు అని, యువత ఆయన బాటలో నడవాలని సూచించారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ 565 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన సర్దార్ పటేల్ దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, క్రీడల అధికారి వెంకటనర్సయ్య, యువజన అధికారి రంజిత్ రెడ్డి, అర్బన్ తహసీల్దార్, ఎంఇఓలు, ట్రెస్మా టౌన్ అధ్యక్షులు, మై భారత్ కన్వీనర్లు, ప్రభుత్వ-ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణం

- **లింగాగృతి దీపాలతో మెరిసిన నాచగిరి**

ప్రతిపక్షం, గజ్వేల్, నవంబర్ 17: కార్తీక దీపారాధన కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆవరణలో చివరి సోమవారం సందర్భంగా దేవస్థానం భక్తులతో నిండిపోయినది. దేవస్థానంలో గల ఉపాలయం రమా సహిత సత్యనారాయణ స్వామి వార్షికోత్సవాలుపురస్కరించుకొని దాతలు కళ్యాణం జరిపించారు. సత్యనారాయణ స్వామి వ్రతములు 85 జంటలు, స్వామి కల్యాణములు 6 జంటలు జరిపించడం జరిగింది. సాయంత్రం కార్తీక దీపారాధన, లింగాకృతిలో మహిళల వెలిగించడంతో దేవాలయం ఆవరణం శోభాయమానంగా మారింది. కార్యక్రమం చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా, చైర్మన్ కార్య నిర్వహణ అధికారి వి.విజయరామారావు, సూచనలతో సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.



ప్రాంతీయం



వడియారం చెరువులోకి మొసళ్లు

- ఆందోళనలో గ్రామస్తులు, జాలరులు

ప్రతిపక్షం, చేగుంట, నవంబర్ 17: చేగుంట మండలం వడియారం చెరువులోకి మొసళ్లు రావడంతో ఆ గ్రామస్తులు, జాలరులు ఆందోళన చెందుతున్నారు. చెరువు పెద్దది కావడంతో సంవత్సరకాలం నీటితో నిండి ఉంటుంది. జాలర్లు సైతం పూర్తిస్థాయిలో చేపలను పట్టలేక పోతున్నారు. ప్రస్తుతం మల్లన్న సాగర్ నీరు రబీ సీజన్లో విడుదల కావడంతో పెద్ద పెద్ద పెంజర్లు, నల్ల నాగులు, మొసళ్లు నీటి ప్రవాహానికి కాలువల ద్వారా చెరువు కుంటల నుండి పెద్ద చెరువులలోకి చేరుకున్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి వడియారం చెరువులోకి నీరు ప్రవహించింది. అంతేకాకుండా మల్లన్న సాగర్ నీరు రామంతపూర్ పెద్ద చెరువులోకి విడుదలై హల్దీ వాగు ప్రాజెక్ట్ లోకి నీరు చేరింది. ఎప్పుడు లేని విధంగా పెంజర్లు చెరువు కుంటల కట్టలపై, పొలం గట్లపై తిరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వడియారం చెరువులో రెండు రోజుల క్రితం ఒక మొసలి కనిపించినప్పటికీ రెండవ రోజు రెండు మొసళ్లు కనిపించాయి. పశువులను నీరు తాగించడానికి చెరువు వద్దకు వెళ్లాలన్నా కాపర్లు, రైతులు జంకుతున్నారు.



డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

ప్రతిపక్షం, సిద్దిపేట టౌన్, నవంబర్ 17: డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్ హౌస్ షాపును ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రస్తుతం తింటున్న ఆహార పదార్థాలు రసాయనిక ఎరువులతో మిళితమై ఉంటున్నాయని, తద్వారా శరీరానికి కావలసిన సరియైన పోషకాలు లభించడం లేదన్నారు. అందుకుగాను ప్రతి ఒక్కరూ డ్రై ఫ్రూట్స్ వినియోగించి ఆరోగ్య సమతుల్యతను కాపాడుకోవడం ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డ్రై ఫ్రూట్ హౌస్ బ్రాంచీలు భారతదేశంలో 220 పైగా ఉన్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యంత నాణ్యమైన డ్రైఫ్రూట్లను అందిస్తున్న ఏకైక సంస్థగా తెలిపారు బెంగళూరు, పూణే ,హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ , కోయంబత్తూర్ , అహ్మదాబాద్ , మొహాలి, బళ్లారి, కర్నూల్ వంటి ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా 200 పైగా బ్రాంచీలు ఉన్నట్లు డ్రై ఫ్రూట్ హౌస్ నిర్వాహకులు తెలిపారు.



విజయవంతంగా ముగిసిన
సీఐటీయూ జిల్లా 4వ మహాసభ

- ఈ మహాసభలో పలు తీర్మానాలకు ఆమోదం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి

ప్రతిపక్షం, సిద్దిపేట అర్బన్, నవంబర్ 17: సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాలుగో మహాసభలు విజయవంతంగా జరిగాయని, ఈ మహాసభల విజయవంతానికి సహకరించిన కార్మిక వర్గానికి అందరికీ ధన్యవాదాలు అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల్ స్వామి తెలిపారు. సోమవారం కార్మిక కర్షక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా సీఐటీయూ నాలుగో మహాసభలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించామని తెలిపారు. కార్మిక హక్కులను హరించే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుపరిచి 29 చట్టాలను తిరిగి తీసుకురావాలని మహాసభ డిమాండ్ చేసింది. ఈ తీర్మాన అమలు కోసం రాబోయే కాలంలో పోరాటాలను ఉదృతం చేస్తామని మహాసభ నిర్ణయం చేసింది అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

41 మందితో జిల్లా కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్షులుగా సందబోయిన ఎల్లయ్య, కార్యదర్శిగా కాముని గోపాలస్వామి, కోశాధికారిగా గొడ్డు బర్ల భాస్కర్ ఉపాధ్యక్షులుగా శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎం పద్మ, బండ్ల స్వామి, కాట మధు, సింగిరెడ్డి చంద్రారెడ్డి. సహాయ కార్యదర్శులుగా చొప్పరి రవికుమార్, తునికి మహేష్, ఇప్పకాయల శోభ, మామిడాల కనకయ్య, చన్ రాజు బాల్ లక్ష్మి, ప్రవీణ, ఒకరు కో ఆప్షన్, మరో 26 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలి

ప్రతిపక్షం, నిర్మల్, నవంబర్ 17: మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు అన్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘ భవన్ లో మాలల రణభేరి మహాసభ వాల్ పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ ఈ నెల 23 న హైదరాబాద్ సరూర్ నగర్ మైదానం లో జరిగే మాలల రణభేరి మహాసభ నీ జిల్లా లోని మాల మహానాడు నాయకులు సంఘ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని అన్నారు, జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ వర్గీకరణ వలన మాల సమాజం విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతుందని అందుకు మాలలు అందరూ సభకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. నాయకులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జె. లక్ష్మణ్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు డి. రాములు, మహిపాల్ ప్రభుదాస్, పురుషోత్తం, బోర శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, బోర శ్రీధర్, రావుల గంగన్న, అనంతరావు దుర్గే తదితర మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.



“

ఐబమ్మ రవి గురించి మాజీ భార్య సమాచారం ఇచ్చిందన్న వార్త అబద్ధం. అతని గురించి తమకు ఎవరూ ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు. పోలీసులే స్వతహాగా పట్టుకున్నారు. రవి అరెస్టు తర్వాత పోలీసులపై చాలా మంది మీమ్స్ చేశారు. వారిపై చర్యలు తీసుకుంటాం. రవి మహారాష్ట్ర, ఏపీ నుంచి ప్రహ్లాద్ కుమార్ పేరిట డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తీసుకున్నాడు.

- హైదరాబాద్ సీపీ సజ్జనార్

ఆటో డ్రైవర్లకు కేటీఆర్ భరోసా

- జిల్లా ఆటో అన్నలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా
- ఆటో అన్నలకు బాకీ పడిన రూ. 24 వేల బాకీ వెంటనే చెల్లించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రతిపక్షం ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) సోమవారం తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉన్నదని గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, వారి సంక్షేమానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అసంఘటిత రంగంలోని డ్రైవర్లందరికీ, కేవలం ఆటో డ్రైవర్లకే కాకుండా, రైతు బీమా తరహాలోనే రూ. 5 లక్షల ప్రమాద బీమా (యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) అమలు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన అక్టోబర్ నెలలో ఈ బీమా ప్రీమియంను కట్టకపోవడంతో, ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 1,000 చొప్పున సంవత్సరానికి రూ. 12,000 సహాయం చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే, ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. రెండేళ్లకు కలిపి ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వం రూ. 24,000 బాకీ ఉంది. ముందు ఆ బాకీ కట్టండి అని డిమాండ్ చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉండే ఆటో డ్రైవర్లు దాదాపు 5,000 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టడం లేదు కాబట్టి, పార్టీ తరపున వ్యక్తిగతంగా నేను కట్టిస్తాను" అని కేటీఆర్ ప్రకటించారు. డ్రైవర్లందరి వివరాలను సేకరించి, బుధవారం సాయంత్రంలోగా అందజేయాలని కేటీఆర్ అక్కడి నాయకులకు, ఆటో యూనియన్ల వారికి సూచించారు. ఈ లిస్ట్ అందిన వెంటనే మూడు, నాలుగు రోజుల్లోనే బీమా చెల్లింపునకు చెక్కులు పంపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



ఏడేళ్ల బాలికపై అత్యాచారం

- కేసు నమోదు, నిందితుడి రిమాండ్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, నవంబర్ 17: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ గీత తెలిపారు. శనివారం రాత్రి బాలిక ఇంటి బయట ఆడుకుంటుండగా పక్కింటి బాపు అనే వ్యక్తి ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. వెంటనే బాలిక రోదిస్తూ కుటుంబ సభ్యులకు విషయం తెలపడంతో వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో బాపుపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.



ఎర్ర జెండాలతోనే.. ప్రజాస్వామ్య పరిరక్షణ

- సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, నవంబర్ 17: అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం దేశంలోని సంపదనంతా కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు దోచిపెడుతుందని, బీజేపీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య,రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ఎర్రజెండాలన్నీ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఈ నెల 15న జోడే ఘాట్లో ప్రారంభమైన ప్రచార జాత నేడు కరీంనగర్ కు చేరుకోవడం జరిగింది. జాతాకు నాయకత్వం వహిస్తున్న చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లతో పాటు జాతలో వస్తున్న రాష్ట్ర నాయకులకు సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పద్మనగర్ లో ఘన స్వాగతం పలికి, పూలమాలలు వేసి ఎర్ర కండువాలతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు. శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు నినాదాలు చేస్తూ పద్మనగర్ నుండి రాంనగర్, మంకమ్మతోట,గీతాభవన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ కొట్టే అంజలి,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి,బండ రాజిరెడ్డి, మచ్చ రమేష్, బామండ్ల పెల్లి యుగేందర్,పిట్టల శ్రీనివాస్,బూడిద సదాశివ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా బంగారయ్య ఎన్నిక

ప్రతిపక్షం, చేగుంట, నవంబర్ 17: ఎస్టీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి బంగారయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు పెంటా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ రావు, కార్యవర్గ సభ్యులు గందె పాండు, వారాల నర్సింహులు, సుధాకర్, సిద్ధిరాములు, సత్యనారాయణ, రఘుపతి, కిషన్, శ్రీనివాస్, రాములు, సలీం, మహిళా అధ్యక్షురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో టీడీపీ నేత ఆగయ్య మృతి

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్ నవంబర్ 17: ఎన్టీఆర్ వీరాభిమాని, కరీంనగర్ కు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు కళ్యాడపు ఆగయ్య(72) కన్నుమూశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని వీడకుండా పనిచేశారు. ప్రస్తుతం కరీంనగర్ టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ గా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆగయ్య పని చేస్తున్నారు. పార్టీలో చంద్రబాబు కంటే సీనియర్ గా గుర్తింపు ఉంది.

ఆగయ్య మరణం తీరనిది: సీఎం చంద్రబాబు

కరీంనగర్ కు చెందిన టీడీపీ సీనియర్ నేత, కళ్యాడపు ఆగయ్య మరణం విచారకరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందిస్తోన్న ఆగయ్యను ఈ మధ్యనే మహానాడు వేదికగా తాను, బాలకృష్ణ సత్కరించుకున్నామని, ఎంతో అంకితభావంతో పార్టీకి ఆగయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం ఆగయ్య అని అన్నారు. ఆయన కుటుంబానికి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



వైద్యరంగ అభివృద్ధికి ఇది చిరస్మరణీయ ఘట్టం

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, నవంబర్ 17:- మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాలలో రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన చేశారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారు. నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపరింటెంట్ సునీత, డీసీహెచ్ ఎస్ శివ దయాల్, ఎంసీపి హెచ్ఓడీ రాజశ్రీ, వివిధ ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

పశువైద్యశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పశువులకు మెరుగైన వైద్యం అందించడానికి పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 2 పశు వైద్యశాల భవనాలను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. సోమవారం పాపన్నపేట్ మండలం చికోడు గ్రామంలో, నాగ్సన్పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా పశువైద్యశాల భవనాలను నిర్మించడంతోపాటు అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, పంచాయతీరాజ్ డీఈ పాండురంగారావు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రాంతీయం

స్టూడెంట్స్ క్లబ్ విధానం స్ఫూర్తిదాయకం

- ప్రతి ఏడాది సైకిళ్ల పంపిణీ, పరీక్ష ఫీజు చెల్లిస్తాం
- జిల్లా కలెక్టర్ కు అభినందనలు
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్ నవంబర్ 17: విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు రాణించేందుకు కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్టూడెంట్స్ క్లబ్బుల ఏర్పాటు విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రమంతా అమలు చేయాల్సింది గా ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. జిల్లాలోని 172 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన, స్నేహిత, ఈకో స్పోర్ట్స్, కాన్షియస్ నెస్, రిటరల్లి ల్యాథర్న్ క్లబ్బులలో సభ్యులుగా ఉన్న 2,566 మంది విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ టీ షర్టులను, బ్యాడ్జీలను అందించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 578 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. కళాభారతిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు టీ షర్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్బుల విధానం ద్వారా విద్యార్థుల్లో లీడర్ షిప్, ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలను వారు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రతి క్లబ్ విద్యార్థికి ప్రత్యేక బాధ్యత ఉందని తెలిపారు. స్నేహిత క్లబ్ ద్వారా బాలికల అభివృద్ధి, లైంగిక వేధింపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, కృపారాణి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సర్దార్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం

- యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి సంజయ్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్ నవంబర్ 17: సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. వారందరితో కలిసి పాదయాత్ర చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు. అంతకుముందు పాదయాత్ర ఆరంభంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

సౌదీ ఘటనపై దిగ్భ్రాంతి

సౌదీ బస్సు ప్రమాద ఘటనపై కరీంనగర్ పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విదేశాంగ శాఖ, హోంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతోనూ మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని సౌదీలోని భారత దౌత్యవేత్తలు తక్షణ సహాయక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సౌదీ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తాం. బాధితులకు సహాయర్థం పైన పేర్కొన్న టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సదరం సర్టిఫికెట్స్ పై విచారణ చేపట్టాలి

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్ , నవంబర్ 17 : సదరం సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు జరుగుతున్నాయని సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఢిల్లీకు ఫిర్యాదు చేశామని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్స్ లలో జారీ చేయు విధానంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. దింతో అర్హులైన వికలాంగులకు అన్యాయం జరుగుతుందని, కొంతమంది అక్రమంగా సదరం సర్టిఫికెట్స్ పొంది పెన్షన్స్, ఉద్యోగం పొందారని ఆరోపించారు. వెంటనే విజిలేన్స్ విచారణ చేపట్టి అర్హులైన దివ్యాంగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నగరంలో నేడు సర్దార్ పటేల్ యూనిటీ మార్చ్

ప్రతిపక్షం, ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17 : సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ నగరంలో నేడు (మంగళవారం) యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎన్.వై.కే సమన్వయకర్త శైలి బెల్లాల్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ చౌక్(వర్ని చౌరస్తా) నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ పాదయాత్ర శివాజీ చౌక్, ఫులాంగ్ చౌరస్తా, కోర్టు సర్కిల్ మీదుగా పాత కలెక్టరేట్ మైదానం వరకు కొనసాగుతుందని వివరించారు. యూనిటీ మార్చ్ (పాదయాత్ర)లో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తోపాటు పలువురు ఉన్నతాధికారులు, నగర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అన్ని వర్గాల వారు యూనిటీ మార్చ్ లో భాగస్వాములై దేశ ఐక్యతను చాటాలని కోరారు.





'షీ-లీడ్స్' స్ఫూర్తి.. మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం

- కరీంనగర్‌లో వినూత్న పోలీసింగ్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, నవంబర్ 17: 'మేమున్నాం' అనే ధైర్యాన్ని, భరోసాను కేవలం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నారు కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లోని మహిళా పోలీసులు. పోలీసు శాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం వినూత్నమైన 'షీలీడ్స్' శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం ఆఫీస్ విధులకే పరిమితం కాకుండా, మహిళా పోలీసులను 'విజిబుల్ పోలీసింగ్'లో ముఖ్య భాగస్వామ్యం చేసేందుకు వారికి 'బ్లూ కోల్ట్స్' విధులు కేటాయించడం, ఈ ఆలోచన ఇప్పటికే సత్ఫలితాలనిస్తోంది. ప్రజలకు భద్రతపై మరింత దృఢమైన నమ్మకాన్ని కల్పించడంలో మహిళా బ్లూ కోల్ట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు.అయితే క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా మహిళా పోలీసులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని సీపీ తెలిపారు.

క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ

పోలీసు శాఖలో విధులు నిర్వహించాలంటే శారీరక ధృడత్వంతో పాటు మానసికంగా కూడా ధృడంగా ఉండాలని, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నపుడే ప్రజలను రక్షించగలం' అని సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నినాదానికి అనుగుణంగానే, దాదాపు 100 మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.

కరాటే (అన్ ఆర్మ్డ్ కంబాట్ కోర్స్): ఆత్మరక్షణ విద్యలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని, వీరు తమను తాము రక్షించుకోవడమే కాక, ఆపదలో ఉన్న పౌరులకు రక్షణ కల్పించేలా వీరికి శిక్షణ అందిస్తున్నామన్నారు.

నిరసనకారుల నిర్వహణపై శిక్షణ: ధర్నాలు, నిరసనల్లో ముఖ్యంగా మహిళా నిరసనకారులను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మెళకువలుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సున్నితమైన అంశాలను ఎలా సమర్ధంగా, మానవీయంగా నిర్వహించాలో నేర్పిస్తున్నామన్నారు.

మానసిక ఒత్తిడి అధిగమనం: కఠినమైన క్షేత్ర స్థాయి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు, పోలీసులకు మానసిక ధృడత్వాన్ని పెంచేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని సీపీ తెలిపారు.

భరోసాకి కొత్త అర్థం : క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు, ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ మహిళా పోలీసులను సన్నద్ధం చేస్తోంది. విధి నిర్వహణలో నిరంతర అప్రమత్తత అవసరమని, నేర్చుకున్న ఈ అంశాలను అవసరమైతే తప్పకుండా ఉపయోగించుకోవాలని సీపీ మహిళా పోలీసులకు సూచించారు. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ తీసుకున్న ఈ 'షీలీడ్స్' చొరవ, మహిళా శక్తిని కేవలం కార్యాలయానికే పరిమితం చేయకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారికి మరింత దగ్గరయ్యేలా చేస్తుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. మహిళా బ్లూ కోల్ట్స్ బృందం వీధుల్లో తిరుగుతుంటే, తమకు రక్షణ ఉందనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రజల్లో మరింత పెరుగుతాయని సీపీ అభిప్రాయ పడ్డారు. ఈ వినూత్న సంస్కరణ ద్వారా కరీంనగర్ పోలీసు శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలనిస్తుందని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి కరాటే మాస్టర్ వసంత్ కుమార్ ఇతర ఇన్స్పెక్టర్లు మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేయాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- రామగుండం గురుకుల కళాశాల సందర్శన

ప్రతిపక్షం ప్రతినిధి, గోదావరిఖని, నవంబర్ 17: రామగుండం గురుకుల కళాశాలను సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తగిన సదుపాయాలను కల్పిస్తామని, కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కళాశాలకు మిషన్ భగీరథ ద్వారా వచ్చే నల్ల వాటర్ కనెక్షన్లు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రామగుండం గురుకుల కళాశాల కు వెళ్లే రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతి నిర్మించాలని, విద్యార్థులకు క్రీడా మైదానం, కళాశాల భవనాన్ని, పెయింటింగ్, కలరింగ్ వేయించాలని, పిల్లలకు నీటి సౌకర్యం కోసం బోర్,ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండం గురుకుల కళాశాలకు పర్మనెంట్ ప్రిన్సిపాల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని పేరెంట్స్ కు కళాశాలలో పేరెంట్స్ వెయిటింగ్ హాల్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కళాశాలలో జనరేటర్ సదుపాయం కల్పించాలని, గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి సతీష్ పేరెంట్స్ కమిటీ నాయకులు విద్యార్థులతో కలిసి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, లక్ష్మీనారాయణని, రాష్ట్ర కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,రేణిగుంట్ల ప్రవీణ్, నీలా దేవి,రాంబాబు నాయక్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ,జిల్లా ఎస్సి ఎస్టి కమిటీ సభ్యులు మధు లను కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాలడీసీఓ దేవసేన,కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, కళాశాల ఎస్విపి, జేవీపీ రజిత, పేరెంట్స్ కమిటీ నాయకులు రామగుండం గురుకుల కళాశాల చైర్మన్ ఉషారాణి మురళి ,వైస్ చైర్మన్, మాధవి,ప్రధాన కార్యదర్శి, భాగ్యలక్ష్మి, కోశాధికారి, అంజలి, కార్యదర్శులు సం సంధ్యారాణి రజిత కార్యవర్గ సభ్యులు నవీన, కళ్యాణి,జ్యోతి,సరళ, కన్నం సంపత్ మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్ ఉపాధ్యాయ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపిన 'వందేమాతరం'

- రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు వేరేవిల్లి రవీందర్రావు

ప్రతిపక్షం ప్రతినిధి, మంచిర్యాల, నవంబర్ 17: స్వతంత్రం వచ్చి 150 ఏళ్ల సందర్భంగా మంచిర్యాల లక్షెట్టిపేట, చెన్నూర్, జన్నారం, బెల్లంపల్లి, హాజీపూర్, మందమర్రి ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం వందేమాతరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు వేరేవిల్లి రవీందర్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమయంలో ప్రజలందరిని ఏకతాటికి తెచ్చిన వందేమాతర గీతం ఉద్యమ స్ఫూర్తిని నింపింది అన్నారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, పురుషోత్తం రాజు, వంగపల్లి వెంకటేశ్వర్, ఎనగందుల కృష్ణ, రంగ శ్రీశైలం, గొర్రె చక్రవర్తి, వేణుగోపాల్, వైద్య శ్రీధర్, జాడు తిరుపతి, పచ్చ వెంకటేశ్వర్లు పెద్దలు పాల్గొన్నారు.



పోలీస్ ప్రజావాణికి 20 ఫిర్యాదులు

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17 : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు వచ్చాయి. పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.



వృద్ధుల పోషణా చట్టం 2007 కర పత్రాల విడుదల

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17 : వయో వృద్ధుల పోషణా చట్టం 2007 నియమ నిబంధనలు తెలిపే కర పత్రాలను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పలువురు జిల్లా అధికారికారుల సమక్షంలో విడుదల చేశారు. ఈ నెలా 12 నుండి 19 వరకు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలలో అన్ని వృద్ధాశ్రమాలలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించి వయో వృద్ధులకు అవసరమగు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడి), అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ట్రైనీ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి,మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



అమెరికా నుంచి ఎల్పీజీని దిగుమతి చేసుకునేందుకు కీలక ఒప్పందం కుదిరింది. ఏడాదిపాటు ఈ డీల్ అమల్లో ఉంటుంది. ఇండియా కంపెనీలు 2.2ఎంటీపీఏ ఇంపోర్ట్ చేసుకుంటాయి. ఇది మొత్తం వార్షిక దిగుమతుల్లో 10 శాతానికి సమానం. ప్రజలకు మరింత తక్కువ ధరకు ఎల్పీజీని అందించడంలో ఇదొక ముందడుగు.

-కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్

ప్రాంతీయం



దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

- **బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, నవంబర్ 17: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ దేశ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యం నాటికి విచ్చనంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్దార్ పటేల్ దేనని పేర్కొన్నారు. గత పాలకులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకర్ల అరాచక పాలన నుండి విముక్తి కలిగించి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన వల్లభాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పకి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, ఆర్డీవో రత్నా కళ్యాణి, తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ , సుంకరి సాయి బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి

భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

ప్రతిపక్షం, నిర్మల్, నవంబర్ 17: నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భూమి పూజ చేసారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుకు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్, ట్రెజరర్ అల్లం భాస్కర్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, నాయకులు తాజామాజీ కౌన్సిలర్లు సాదం అరవింద్, బిట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్ పతి, శ్రీరామోజు నరేష్, జప ప్రసాద్, జుట్టు దినేష్, సాత్విక్, రంజిత్, గంజి రాజు, సుంకరి రాజేష్, బంటి, ఈర్ల విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



యువత సన్మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు బాగు

- **క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పోలీస్ కమిషనర్**

ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17 : యువత సన్మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు బాగుంటుందని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. బోధన్ రూరల్ సర్కిల్ సరికొత్త ఆలోచనతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా యువత డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ బోధన్ పోలీస్ ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించగా సోమవారం ముగింపు కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. బోధన్ డివిజన్ పరిధిలోని బోధన్ రూరల్ , ఎడపల్లి , రెంజల్ పోలీస్ స్టేషన్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీస్ ట్రైనింగ్ మైదానంలో 26 టీం లు పాల్గొన్నాయి. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువకులు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో ఉత్సాహంగా పాల్గొని , ఆటలో స్ఫూర్తిని చూపించినందులకు ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలన్నారు. మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోంది. ఇది ఒక ప్రమాదకరమైన మార్గమన్నారు. ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగు పెడితే, జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉందన్నారు. మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సీపీ బహుమతులను ప్రధానము చేశారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులకు బహుమతులను ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ , బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎడపల్లి ఎస్సై రమా , బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి , రెంజల్ ఎస్సై చంద్ర మోహన్, కోటగిరి ఎస్సై సునీల్, 26 జట్ల క్రీడాకారులు, యువత బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం



ప్రతిపక్షం, హనుమకొండ, నవంబర్ 17 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు. మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, హెల్ప్ డెస్క్, ల్యాబ్, ప్రాథమిక పరీక్షల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మ వ్యాధి, ఛాతీ, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను అందిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. కాకతీయ వైద్య కళాశాలకు చెందిన పది విభాగాలు, ఎంజీఎం ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఎల్కతుర్తి, గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశా లు , మహిళా సమాఖ్య సభ్యులు , గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు. ప్రతి ఒక్కరికి బీపీ తో పాటు అవసరమైన వారికి షుగర్ , హిమోగ్లోబిన్ పరీక్షలను అక్కడే నిర్వహించగా ఇతర ల్యాబ్ పరీక్షలకు సమూనాలు సేకరించి తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ లో పరీక్షల నిమిత్తం పంపించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని , స్థానికంగా అందుతున్న వైద్యంతో పాటు, స్పెషలిస్ట్ వైద్య సేవలు అవసరం ఉండి పనుల ఒత్తిడి వల్ల అలాగే వైద్య పరీక్షలకుటెస్టులకు అదనంగా డబ్బులు వెచ్చించలేక పట్టణాలకు వెళ్లలేక పోతున్న వారి కోసం మండల కేంద్రంలో వారికి అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీపీ విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ సంతాజీ, సీఐ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ ను కలిసిన ఆర్మీ అధికారులు

ప్రతిపక్షం, హనుమకొండ, నవంబర్ 17: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను చెన్నైలోని ఆర్మీ రిక్రూటింగ్ డీడీజి , బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, కల్నల్ సునీల్ యాదవ్ చర్చించారు.

ప్రజావాణి వినతులపై వెంటనే చర్యలు చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



ప్రతిపక్షం, హనుమకొండ, నవంబర్ 17: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణదారులపై

చర్యలు తీసుకోవాలి

ప్రతిపక్షం, గుండాల, నవంబర్ 17: గుండాల మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు పెరగడంతో స్థానిక ఆదివాసి హక్కులు క్రమంగా దెబ్బతింటున్నాయని ఆరోపిస్తూ, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం మండల తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేసి, అక్రమ నిర్మాణదారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనెం రమణబాబు మాట్లాడుతూ గుండాల ఒక ఏజెన్సీ మండలం అయినప్పటికీ, 1/70 చట్టం, పేసా చట్టం మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టాలకు విరుద్ధంగా భారీ స్థాయిలో వలసలువస్తున్న వ్యక్తులు భూములను కొనుగోలు చేస్తూ, అక్రమ క్రయ విక్రయాలు జరుపుతున్నారని తెలిపారు. ఈ కారణంగా భూముల ధరలు విపరీతంగా పెరిగి, స్థానిక ఆదివాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు జబ్బ సుదర్శన్, తాటి బాలకృష్ణ, కుంజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల స్పందనతో సమస్య పరిష్కారం

మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిన ఘటనపై చర్యలు

ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, నవంబర్17: వాజేడు మండలం జగన్నాధపురం-వాజేడు మార్గంలో ఈనెల 13న మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి పెద్ద ఎత్తున నీరు వృథా అవుతున్నట్లు ప్రతిపక్షం పత్రికలో వార్త ప్రచురితమైన నేపథ్యంలో, అధికారులు వెంటనే స్పందించారు. తాయిస్మా బోర్ సమీపంలో పైప్ పగిలిన విషయం ప్రతిపక్షం పత్రిక ద్వారా కూడా వెలుగులోకి రావడంతో, పైప్‌లైన్ మరమ్మత్తు బృందాన్ని సంఘటనస్థలానికి పంపించారు. “ప్రతిపక్షం పత్రికలో వచ్చిన వార్తను గమనించిన వెంటనే పైప్‌లైన్ దెబ్బతిన్న ప్రదేశాన్ని గుర్తించాం. మట్టి దిగదుడుపు, వర్షాల ప్రభావం, అలాగే భారీ వాహనాలు వెళ్లే సందర్భంలో ఒత్తిడి పెరగటం వల్ల పైప్ కప్లింగ్ భాగం పైపు పగిలి పోయింది” అని వివరించారు. ప్రస్తుతం పైప్‌ను పూర్తిగా తవ్వించి, దెబ్బతిన్న భాగాన్ని మార్చేందుకు మిషన్ భగీరథ టెక్నికల్ సిబ్బంది పనులు ప్రారంభించారు. నీటి సరఫరా అంతరాయం లేకుండా తాత్కాలికంగా సమీపంలోని మరొక లైన్ ద్వారా నీటి పంపిణీ ఏర్పాటు చేసినట్లు కూడా తెలిపారు. “భవిష్యత్తులో ఇలాంటి లోపాలు రాకుండా ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలిస్తాం. పైప్‌లైన్ బలపరిచే చర్యలు కూడా చేపడతాం” అని హామీ ఇచ్చారు.


ప్రతిపక్షం

మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీళ్లు వృథా

ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, నవంబర్ 13: వాజేడు మండలం సమీపంలోని జగన్నాధపురం వైపుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి తాగునీరు వృథాగా పోతున్నది. ముఖ్యంగా తయిస్మా బోర్ సమీపంలో పైపు పగిలిపోవడంతో, ఉదయం వేళల్లో పెద్ద ఎత్తున నీరు ఉధృతంగా బయటికి పొంగిపడుతూ చుట్టుపక్కల నేలమట్టం చెరువులా మారిపోయింది. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం కింద అమర్చిన పైప్‌లైన్‌లు తరచుగా పగుళ్లు రావడం వల్ల భారీగా నీటి వృధా జరుగుతున్నదని గ్రామస్థులు తెలిపారు. వాజేడు మండలం పరిధిలో ఇలాంటి లీకేజీలు గత కొద్దిరోజులుగా పలు చోట్ల చోటుచేసుకోవడం ఆందోళనకరమని వారు అభిప్రాయపడ్డారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మరమ్మత్తు పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతుందని వాపోతున్నారు. తాగునీటి కొరత ఉన్న సమయంలో ఇలా పెద్ద మొత్తంలో నీరు వృథా కావడం ప్రజలకు బాధాకరమని వారు పేర్కొన్నారు. గ్రామస్థులు వెంటనే వాజేడు మండలం తయిస్మా బోర్ సమీపంలోని పైప్‌లైన్‌ను మరమ్మతు చేసి, నీటి వృధా ఆపేలా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ, జలమండలి అధికారులను కోరుతున్నారు.

గ్రామస్తులు స్పందిస్తూ, “వార్త వచ్చిన వెంటనే అధికారులు స్పందించడం అభినందనీయం. సమస్యను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం మంచిదే” అని చెప్పారు. ఈ ఘటనతో మిషన్ భగీరథ పైప్‌లైన్ సంరక్షణపై అధికారులు మరింత అప్రమత్తంఅయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష



ప్రతిపక్షం ప్రతినిధి, నిజామాబాద్, నవంబర్ 17 : జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ఐకెపి ఏ.పీ.ఎంలు, సహకార సంఘాల మండల ఇంచార్జీలు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్లతో ఒక్కో మండలం వారీగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులను సమీక్షించారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన వరి ధాన్యం ఎంత, అందులో సన్నాలు ఎన్ని, దొడ్డు రకం ధాన్యం ఎంత పరిమాణంలో సేకరించారు, సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతులకు బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయా అని ఆరా తీశారు. పలు కేంద్రాలలో ఇంకనూ ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ సంబంధిత మండల ఇంచార్జీలను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిపే అవకాశాలు లేనప్పుడు కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయించారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయని వారికి వచ్చే సీజన్ నుండి కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయమని స్పష్టం చేశారు. ఇప్పటికే ధాన్యం సేకరణ పూర్తయిన చోట చాటింపు వేయించి కేంద్రాలను మూసివేయాలని సూచించారు. కాగా, బిల్లుల చెల్లింపులలో అలసత్వం వహిస్తున్న కేంద్రాల ఇంచార్జీలపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం దించుకునేలా పర్యవేక్షణ జరుపుతూ, వెంటదివెంట ట్రక్ షీట్లు తెప్పించుకుని ఓ.పీ.ఎం.ఎస్ ఎంట్రీలు జరపాలని పదేపదే సూచించినప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. కొద్దిమంది అలసత్వం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొనడం ఎంత మాత్రం సరికాదని, కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించబోమని, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ఒకవేళ ధాన్యం సకాలంలో అన్ లోడింగ్ చేసుకోకపోతే జిల్లా అధికారుల దృష్టికి తేవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకే ధాన్యం తరలించాలని అన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ, ఎక్కడ కూడా లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుడు కారకులు ఎక్కడున్నా పట్టుకుంటాం. నిందింతులు పాతాళ లోకంలో దాక్కున్నా తీసుకువచ్చి కఠిన శిక్షలు విధిస్తాం. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తాం. ఇది కేంద్ర ప్రభుత్వ విధానం. మోదీ ప్రభుత్వానికి మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. నిందితులను చట్టం ముందు నిలబెడుతాం.

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

బిహార్ సీఎం నితీశ్ కుమార్ రాజీనామా

- 20న తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, పాట్నా, నవంబర్ 17: బిహార్ లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై కసరత్తు జరుగుతోంది. దీనికి సంబంధించి ఎన్డీయే నేతల మధ్య ఆదివారం నాడు సమావేశాలు జరిగాయి. ఈసీ అటు గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు 243 మంది ఎమ్మెల్యేల జాబితాను సమర్పించింది. సోమవారం ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రివర్గాన్ని రద్దు చేసే నిర్ణయం తీసుకున్నారు. సమావేశం ముగిసిన వెంటనే రాజ్ భవన్ వెళ్లి గవర్నర్‌కు రాజీనామాను సమర్పించారు. తరువాత బిహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుంది. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే 243 స్థానాలకుగాను 202 సీట్లు కైవసం చేసుకుని అఖండ విజయం సాధించింది. జేడీయూ అధినేత నితీష్ కుమార్ పదో సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నారు. ముహూర్తం కూడా ఖరారు చేశారు. కొత్త ప్రభుత్వం ఈ నెల 20 గురువారం కొలువుదీరబోతుంది. సీఎం తో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణ చేయనున్నారు. ఈ చారిత్రక కార్యక్రమానికి పాట్నాలోని ప్రసిద్ధ గాంధీ మైదాన్ వేదిక కానుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా రానున్నారు. మరోసారి రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన కొనసాగుతుందని జేడీయూ, బీజేపీ నేతలు చెబుతున్నారు.



విశ్వ వీక్షణం



నిప్పంటించుకుని పండ్ల విక్రేత ఆత్మహత్య

- పోలీసులు కస్టడీకి తీసుకున్నారని మనస్తాపం!

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, శ్రీనగర్, నవంబర్ 17: ఉగ్రవాదంపై విచారణలో భాగంగా ఓ పండ్ల వ్యాపారిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ప్రశ్నించి వదిలేశారు. అయితే ఆ వ్యక్తి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జమ్మూకశ్మీర్‌లోని ఖాజీగుండ్‌లో ఈ సంఘటన జరిగింది. ఇటీవల వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించారు. డాక్టర్ల ముసుగులో కొందరు వ్యక్తులు ఉగ్రవాద కుట్రకు పాల్పడటం హర్యానాలోని ఫరీదాబాద్‌లో బయపడింది. నిందితుడైన డా. అదీల్ రాథర్‌ను ఉత్తరప్రదేశ్ సహరాన్‌పూర్‌లో జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అదీల్ పొరుగున నివసించే డ్రై ఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ వాని, అతడి కుమారుడు జిస్రార్ బిలాల్‌ను కూడా పోలీసులు ఆదివారం కస్టడీలోకి తీసుకున్నారు. ప్రశ్నించిన తర్వాత వదిలేశారు. పోలీసుల విచారణ తర్వాత ఖాజీగుండ్‌కు చేరుకున్న బిలాల్ అహ్మద్ నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్రంగా కాలిన గాయాలైన అతడిని శ్రీనగర్‌లోని హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. అయితే అతడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు అన్నది తెలియలేదు.కాగా, మృతుడు బిలాల్ అహ్మద్ కుమారుడు జిస్రార్ బిలాల్‌ను మరింతగా ప్రశ్నించేందుకు ఇంకా పోలీస్ కస్టడీలోనే ఉంచారు. కేసు కీలక నిందితుడు డా. అదీల్ సోదరుడైన డా. ముజఫర్ కూడా కీలక కుట్రదారుడిగా పోలీసులు పరిగణిస్తున్నాడు. ప్రస్తుతం అతడు అఫ్గానిస్తాన్‌లో ఉన్నట్లు సమాచారం.

ఉగ్రవాదానికి మద్దతిస్తే ముప్పు తప్పదు

- పాకిస్తాన్ కు భారత సైన్యాధిపతి వార్నింగ్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, నవంబర్ 17: ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాకిస్తాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చే వారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పాకిస్తాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రమూతాలను ఎగదోయడం మానకపోతే పాకిస్తాన్ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని అన్నారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందన్నారు. ఇప్పటికే 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ట్రెయిలర్ చూపించామని, ఇక పూర్తి సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలను అందించినట్లు తెలిపారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని, రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని మరోసారి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఏకతాటిపై పనిచేస్తున్నారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడినట్లు చెప్పారు. ఇంతకుముందుతో పోలిస్తే చైనాతో సంబంధాలు బలపడుతున్నాయని అన్నారు.



సీఎం స్టాలిన్ సహా పలువురికి బాంబు బెదిరింపు

- తనిఖీలు చేసి నకిలీ అని తేల్చిన పోలీసులు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, చెన్నై, నవంబర్ 17: తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. సీఎం ఎంకే స్టాలిన్ సహా పలువురు సినీ ప్రముఖులకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. స్టాలిన్‌తోపాటూ ప్రముఖ నటులు అజిత్ కుమార్, అరవింద్ స్వామి, ఖుష్బూ నివాసాలను ఆదివారం రాత్రి బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. డీజీపీ కార్యాలయానికి ఆ బెదిరింపు మెయిల్ వచ్చింది. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీలలో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. దీంతో అది బూటకపు బెదిరింపుగా పోలీసులు తేల్చారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తమిళనాడులోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలకు గత కొన్నిరోజులుగా వరుస బాంబు బెదిరింపులు వస్తున్నాయి. ముఖ్యమంత్రి స్టాలిన్, టీవీకే చీఫ్ విజయ్, ప్రముఖ నటులు త్రిష, నయనతార, ప్రభు, రజినీకాంత్, ధనుష్, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోస్, బీజేపీ ప్రధాన కార్యాలయానికి, డీజీపీ ఆఫీసుకి, రాజ్ భవన్, చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అవన్నీ నకిలీ బెదిరింపులుగా తేల్చారు.



దేశీయ స్టాక్ మార్కెట్ల లాభాల జోరు


- దేశీయ కొనుగోలుతో లాభాలతో ముగిసిన సూచీలు

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, ముంబై, నవంబర్ 17: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల జోరును కొనసాగించాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, దేశీయంగా కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సోమవారం లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388.17 పాయింట్లు పెరిగి 84,950.95 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 103.40 పాయింట్లు లాభపడి 26,013.45 వద్ద ముగిసింది. ఇది నిఫ్టీకి కీలక సైకలాజికల్ మార్కు కావడం గమనార్హం. సోమవారం ఉదయం సెన్సెక్స్ 84,700.50 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ట్రేడింగ్ సెషన్ మొత్తం సానుకూలంగానే సాగింది. ఇంట్రాడేలో 84,988.09 వద్ద గరిష్ఠ స్థాయిని, 84,581.08 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. విశ్లేషకుల ప్రకారం, మిడ్‌క్యాప్ కంపెనీలు రెండో త్రైమాసికంలో అంచనాలకు మించి మంచి ఫలితాలను ప్రకటించడంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగింది. ఇది మార్కెట్ వృద్ధికి దోహదపడింది. భవిష్యత్తులో కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరితే మార్కెట్ మరింత ముందుకు దూసుకెళ్లే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్30 షేర్లలో మారుతీ సుజుకి, కొటక్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, టైటన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పవర్‌గ్రిడ్, ఎల్ &టీ, ఎన్‌టీపీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ నష్టాలను చవిచూశాయి. దాదాపు అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది.



ప్రోస్టేట్ క్యాన్సర్.. నిర్లక్ష్యం వద్దు!

ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి పేరు వింటేనే ఒళ్లు జలదరిస్తుంది. ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ వ్యాధికి ఎన్నో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అయితే క్యాన్సర్ వచ్చే ముందే శరీరం కొన్ని సిగ్నళ్లు అందిస్తుంది. దీని ఆధారంగా జాగ్రత్త పడాలి. పురుషులను ఈ మధ్య ప్రోస్టేట్ క్యాన్సర్ బాగా బాధిస్తోంది. సాధారణంగా 65 ఏళ్లు పైబడిన వాళ్లలో వచ్చే ఈ సమస్య ఇప్పుడు యుక్త వయసు వారిలోనూ వస్తోంది. ఇలాంటి డేంజర్ వ్యాధి ముందే వచ్చే సూచనలను అస్సలు నిర్లక్ష్యం చేయవద్దు..



అసలేంటీ ప్రోస్టేట్...

ప్రోస్టేట్ గ్రంధి వీర్యాన్ని తయారు చేసే, తీసుకెళ్లే సెమినల్ ద్రవాన్ని ఉత్పత్తి చేస్తుంది. 50 ఏళ్ల తర్వాత చాలామంది మగాళ్లలో దీనికి క్యాన్సర్ సోకి ప్రాణాంతకం అవుతోంది. ప్రోస్టేట్ గ్రంధి కణాలు కంట్రోల్ తప్పితే క్యాన్సర్ వస్తుంది. ఇందులోనూ చిన్న కణాల కార్సినోమాలు, న్యూరోఎండోక్రైన్ గడ్డ, పరివర్తన చెందిన కణాల కార్సినోమాలు, సార్కోమాస్ అనే రకరకాల క్యాన్సర్లు ఉన్నాయి.

లక్షణాలు ఇవే..

ప్రోస్టేట్ క్యాన్సర్ వస్తే శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ప్రోస్టేట్ గ్లాండ్ సాధారణంగా మూత్రనాళం దగ్గరే ఉంటుంది. మూత్ర విసర్జనలో ఇబ్బంది లేదా మూత్రం పోసేటప్పుడు మంటగా అనిపించడం, రాత్రిపూట ఎక్కువసార్లు మూత్రం పోయడం, మూత్రంలో లేదా వీర్యంలో రక్తం కనిపించడం.. ఇవన్నీ ఈ క్యాన్సర్ లక్షణాలే.. అంగస్తంభన సమస్యలు రావడం, స్ఖలనం సమయంలో నొప్పి అనిపించడం ఉంటాయి. ముఖ్యంగా మీ మూత్రం అలవాట్లను గమనించండి. ముందుకంటే ఎక్కువసార్లు బాత్రూమ్ కి వెళ్తుంటే అనుమానించాల్సిందే. ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి.

క్యాన్సర్ ఎక్కువైతే

చాలాసార్లు రోగం లేట్ గా కనిపెడితే, సరైన ట్రీట్మెంట్ లేకపోతే క్యాన్సర్ ప్రోస్టేట్ గ్లాండ్ బయట ఎముకలు, శోషరస గ్రంథులకు కూడా పాకవచ్చు. కాళ్లు లేదా నడుములో వాపు, నడుము, కాలు లేదా పాదాల్లో తిమ్మిర్లు, నొప్పి, ఎముకల నొప్పి, విరగడం కూడా జరుగుతాయి. సమయం మించితే కోలుకోవడం కష్టం. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే సగటు వయస్సు 68 అని ఉండేది. ఇప్పుడు యంగ్ వాళ్లలో కూడా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్న పురుషుల్లో కూడా ఈ క్యాన్సర్ కనిపిస్తోంది. రెగ్యులర్ గా టెస్టులు చేయించుకుంటే, లక్షణాలు తెలుసుకుని ట్రీట్మెంట్ తీసుకుంటే బతికే ఛాన్స్ ఎక్కువ. పెద్దవాళ్లలో ప్రోస్టేట్ క్యాన్సర్ కన్నా యంగ్ ఏజ్ వాళ్లలో ఈ రోగాన్ని తొందరగా గుర్తించవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా ప్రోస్టేట్ క్యాన్సర్ రెండో అత్యంత కామన్ క్యాన్సర్. మగాళ్లు చనిపోవడానికి ఇది ఆరో ప్రధాన కారణం. నేషనల్ పాపులేషన్ బేస్డ్ క్యాన్సర్ రికార్డు ప్రకారం ఢిల్లీ, కోల్‌కతా, పూణే, తిరువనంతపురంలో మగాళ్లలో ప్రోస్టేట్ క్యాన్సర్ రెండో ప్రధానమైనది. బెంగళూరు, ముంబైలో క్యాన్సర్ మూడో ప్రధానమైనది. ముసలితనంలో క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఎక్కువ. ఫ్యామిలీలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే జాగ్రత్తగా ఉండాలి. లావుగా ఉన్నవాళ్లు అధిక జాగ్రత్తలు తీసుకోవాలి. అనారోగ్యకరమైన లైఫ్ స్టైల్ కూడా క్యాన్సర్ కి మరో కారణం. ఇంట్లోనే పీఎస్ఏ బ్లడ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. ఏదో తేడాగా ఉంటే డాక్టర్ ని కలిసి గుదనాళ పరీక్ష చేయించుకోండి. అక్కడ వాళ్లు ప్రోస్టేట్ ని టెస్ట్ చేస్తారు. పండ్లు, కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం, రెగ్యులర్ ఎక్సర్సైజ్, శరీరానికి తగిన బరువును మెయింటైన్ చేయడం ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ ని తగ్గిస్తుంది. తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోవడం, డైలీ డైరీని తగ్గించడం ఆరోగ్యానికి మంచిది. శారీరకంగా యాక్టివ్ గా ఉండటం కూడా ముఖ్యం. రెగ్యులర్ స్క్రీనింగ్ చేయించుకుంటే ఇంకా మంచిది.

చర్మానికి అందాన్ని తెచ్చే పండ్లు

ఎండాకాలంలో స్కిన్ చాలా డ్యామేజ్ అవుతుంది. ముఖ్యంగా ఎండకు బయటకు వెళ్లేవారి చర్మం మరింత దెబ్బతింటుంది.ఇలా దెబ్బతినకుండా ఉండేందుకు చాలా మంది చాలా రకాల స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ ని వాడుతూ ఉంటారు. అయితే,వాటిలో ఉండే కెమికల్స్ మన చర్మానికి మేలు చేయడం పక్కన పెడితే.. నష్టం చేసే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.మరి, అలా కాకుండా.. చర్మాన్ని అందంగా మార్చుకోవాలంటే ఏం చేయాలా అని ఆలోచిస్తున్నారా? దాని కోసం మీరు పెద్దగా టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. కేవలం కొన్ని రకాల పండ్లతో మీ అందాన్ని పెంచుకోవచ్చు.

1.మామిడి పండు..

మామిడి పండును అన్ని పండ్లలో కెల్లా రారాజుగా పిలుస్తారు. ఇది ఆరోగ్యానికి మాత్రమే కాదు, చర్మంపై కూడా అద్భుతాలు చేస్తుంది. ఈ పండులో విటమిన్ ఏ, సి లతో నిండి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా చేయడానికి, స్కిన్ డ్యామేజ్ కంట్రోల్ చేయడానికి కూడా సహాయం చేస్తుంది. అంతేకాదు.. స్కిన్ ని మృదువుగా మార్చడానికి హెల్ప్ చేస్తుంది.చర్మాన్ని హైడ్రేటెడ్ గా కూడా చేస్తుంది.

2.పుచ్చకాయ..

పుచ్చకాయను వేసవి పండు అని చెప్పొచ్చు. ఈ సీజన్ లో ఆరోగ్యాన్ని కాపాడటంలో ఈ పండు బాగా సహాయపడుతుంది. ఈ పండులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడుతుంది. ఈ పుచ్చకాయలో విటమిన్ ఏ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యవ్వనంగా కనపడతాం.

3. బొప్పాయి

బొప్పాయి పండులో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది చనిపోయిన డెడ్ స్కిన్ సెల్స్ ని తొలగిస్తుంది. ముఖంపై ఏవైనా నల్లమచ్చలు ఉన్నా, వాటిని తొలగించడంలో సహాయం చేస్తుంది. స్కిన్ కలర్ ని మెరుగుపరుస్తుంది.

4. నారింజ

నారింజ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ సి మన స్కిన్ ని మెరిచేలా చేయడానికి సహాయపడుతుంది. నల్లటి మచ్చలను తొలగించడానికి, స్కిన్ ని టైట్ గా మార్చడానికి సహాయపడుతుంది. దీని వల్ల య వ్వనంగా మారేలా చేస్తుంది.

5.పైనాపిల్..

పైనాపిల్ లో బ్రోమెలైన్ పుష్కలంగా ఉంటుంది. ఇది చనిపోయిన డెడ్ స్కిన్ సెల్స్ ని తొలగించడానికి సహాయపడుతుంది. స్కిన్ పై నల్ల మచ్చలు తొలగించడానికీ సహాయపడుతుంది. ఇందులో కూడా విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కూడా చర్మాన్ని యవ్వనంగా మార్చుతుంది.మీరు కోల్పోయిన స్కిన్ గ్లోని మళ్లీ తీసుకురావడంలో సహాయపడుతుంది.

ఈ పండ్లను స్కిన్ కేర్ రొటీన్ లో ఎలా వాడాలి..?

DIY ఫేస్ మాస్క్‌లు: కేవలం అరగంటలో మన ముఖంపై మెరుపు తీసుకురావాలి అంటే ఈ పండ్లతో ఫేస్ మాస్క్ వేస్తే చాలు. తక్షణ మెరుపు కోసం పుచ్చకాయ, బొప్పాయి లేదా మామిడి వంటి పండ్లను తేనె లేదా పెరుగుతో కలపండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 1015 నిమిషాలు అలాగే ఉంచి, తర్వాత శుభ్రం చేసుకోండి.


పండ్లతో కలిపిన ఐస్ క్యూబ్స్: పండ్ల రసం లేదా గుజ్జును ఫ్రీజ్ చేసి, ఆ క్యూబ్స్‌ను ఉపయోగించి మీ ముఖంపై సున్నితంగా రుద్దండి. ముఖం గ్లోయిగా మారుతుంది.

హైడ్రేటింగ్ : రోజంతా రిఫ్రెషింగ్ గా మీ ఫేస్ ఉంచాలి అనుకుంటే, దాని కోసం పండ్ల సారాలను (పుచ్చకాయ, నారింజ లేదా పైనాపిల్ వంటివి) రోజ్ వాటర్‌తో కలపండి. అవి ముఖానికి రాసినా చాలు.

స్క్రబ్‌లు, ప్యాక్‌లు: సున్నితమైన ఎక్స్‌ఫోలియేషన్ కోసం పండ్ల తొక్కలు లేదా గుజ్జులను ఉపయోగించండి. ఉదాహరణకు, నారింజ తొక్కల పొడి లేదా బొప్పాయి గుజ్జును కొద్దిగా తేనెతో కలిపి మీ చర్మాన్ని మృదువుగా , ప్రకాశవంతంగా ఉంచే సహజ స్క్రబ్‌ను తయారు చేసుకోవచ్చు. దీనిని ముఖానికి సున్నితంగా రుద్దడం వల్ల కూడా మీ ముఖాన్ని అందంగా మార్చుకోవచ్చు.









గిల్ కు విశ్రాంతి: సుందర్, అక్షర్ ఔట్

- రెండో టెస్టులో టీమిండియాలో పలు మార్పులు

సౌతాఫ్రికాతో రెండు టెస్ట్ ల సిరీస్‌ను టీమిండియా ఓటమితో మొదలుపెట్టింది. ఈ విజయంతో రెండు టెస్ట్ ల సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. కాగా, ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ గౌహతిలో శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను సమం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. కాగా, తొలి టెస్ట్ తరహాలోనే రెండో మ్యాచ్ గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని సౌతాఫ్రికా భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. రెండో టెస్ట్ కు టీమిండియా తుదిజట్టులో మార్పులు జరిగే అవకాశం ఉందంటున్నారు. తొలి టెస్ట్ లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగినప్పటికీ, ఆశించిన ఫలితం దక్కలేదు. మెడనొప్పితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్ ఆడతాడా! అన్నది అనుమానమే! అతను పూర్తిగా కోలుకున్నప్పటికి, విశ్రాంతి ఇవ్వాలని అనుకుంటున్నారు. అతని స్థానంలో దేవదత్ పడిక్కల్ ఆడవచ్చు. వాషింగ్టన్ సుందర్ కూడా అడే అవకాశాలు లేవంటున్నారు. ఆఫ్ స్పిన్నర్‌ను జట్టులో ఉంచాలనుకుంటే అక్షర్ పటేల్ ఆడకపోవచ్చు. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ కుమార్ రెడ్డి జట్టులోకి రావచ్చు. నలుగురు స్పిన్నర్లతోనే ఆడాలనుకుంటే మాత్రం గిల్ స్థానంలో సాయి సుదర్శన్ వస్తాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్ కూడా సత్తా చాటాలి. రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్/వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్ /దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్.

బవుమాకు క్షమాపణలు చెప్పిన బుమ్రా

- వివాదాస్పదంగా మారిన 'మరుగ్గుజ్జు' వ్యాఖ్యలు

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్ లో టీమిండియాకు అనూహ్యంగా ఓడిపోయింది. దీంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అసాధారణ బ్యాటింగ్‌తో భారత్ గెలుపును అడ్డుకున్నాడు. బవుమా, కార్బిన్ బోష్ పార్ట్‌నర్‌షిప్ టీమిండియాను దారుణంగా దెబ్బతీసింది. అయితే, మ్యాచ్ ముగిసాక జస్‌ప్రీత్ బుమ్రా టెంబా బవుమా దగ్గరకు వెళ్లి క్షమాపణలు చెప్పాడు. తాను ఉద్దేశపూర్వకంగా మాటలు అనలేదని వివరణ ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో బవుమా బ్యాటింగ్ చేసేటపుడు బుమ్రా, రిషభ్ పంత్ మధ్య రివ్యూ కోసం జరిగిన సంభాషణ స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యింది. బవుమా ఎల్బీడబ్ల్యూ విషయంలో రివ్యూ తీసుకోవాలా? వద్దా? అని వారు చర్చించుకున్నారు. ఈ చర్చలో అనుకోకుండా బవుమా మరుగుజ్జు అంటూ బుమ్రా వ్యాఖ్యానించాడు. పంత్ కూడా దాదాపు అలాంటి వ్యాఖ్యలే చేశాడు. ఉద్దేశపూర్వకంగా అనకపోయినా ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బవుమా, సౌతాఫ్రికా టీమ్ సీరియస్‌గా తీసుకోకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం విమర్శలు కొనసాగాయి. టీమిండియా ఓటమి నేపథ్యంలో అభిమానులు ట్రోలింగ్‌కు దిగారు. వివాదరహితుడైన బుమ్రా తొలిసారి సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కొన్నాడు. అందుకే, ఉద్దేశపూర్వకంగా అనకపోయినా క్షమాపణలు చెప్పి తన హుందాతనాన్ని చాటుకున్నాడు. దీంతో బుమ్రా అభిమానులు అతడి మీద ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మనసులు గెలుచుకున్నాడని అభినందిస్తున్నారు.



అంధుల టీ20 పాక్ పై టీమిండియా విజయం

- ఎనిమిది వికెట్ల తేడాతో ఓడిన దాయాది జట్టు

శ్రీలంకలో పాకిస్తాన్ తో జరిగిన ఐసీసీ అంధుల మహిళల టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఓ కీలక ఘనతగా నిలిచింది. గెలుపోటముల కంటే మానవత్వమే ముఖ్యమన్నట్టుగా, పహల్గామ్ ఉగ్రవాదదాడి తర్వాత ఇరు దేశాల క్రికెట్ జట్లు మైదానంలో కరచాలనం చేసుకున్నాయి. కొలంబోలో ఈ ఆసక్తికర మ్యాచ్ జరిగింది. పాకిస్తాన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 135 పరుగులకే ఆలౌటైంది. ఆరంభంలోనే 23 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయినప్పటికీ, మెహ్రీన్ అలీ (66), బుష్రా అష్రఫ్ (44) పరుగులు చేసారు. భారత ఫీల్డింగ్ అద్భుతంగా ఉంది. పాక్ జట్టుకు చెందిన ఏడుగురు ఆటగాళ్లను వీరు రనౌట్ చేయడం విశేషం. అనంతరం ఛేదనలో భారత అంధుల మహిళా జట్టు 10 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి గెలిచింది. కెప్టెన్ దీపికా టీసీ 45 పరుగులు చేసింది. అనేఖా దేవి కేవలం 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ విజయంతో టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది వరుసగా ఐదో విజయం కావడం గమనార్హం.



డబ్ల్యూటీసీ 4వ స్థానానికి చేరిన టీమిండియా

- అగ్రస్థానంలో ఆస్ట్రేలియా: రెండో స్థానంలో సౌతాఫ్రికా

సౌతాఫ్రికాతో తొలి టెస్టును భారత్ 30 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ క్రమంలో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం దిగజారింది. ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ తాజా మ్యాచ్‌తో కలిపి ఎనిమిది టెస్టులు ఆడింది. నాలుగింటిలోనే విజయం సాధించింది. మూడు టెస్టులలో ఓటమిపాలైంది. ఇంకో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో భారత్ 54.17 పాయింట్ పర్సెంటేజీతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఇపుడు భారత్ ఖాతాలో 52 పాయింట్లు ఉన్నాయి. కాగా, ఈ మ్యాచ్‌లో నెగ్గిన సౌతాఫ్రికా రెండో స్థానానికి చేరుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న సఫారీ జట్టు ఇప్పటిదాకా మూడు టెస్టులు ఆడింది. ఇందులో రెండు నెగ్గి, మరో టెస్టు ఓడిపోయింది. దీంతో 66.67 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో ఉంది. ఇక మూడింట మూడు టెస్టులలో గెలిచి ఆస్ట్రేలియా 100 పాయింట్ పర్సెటేజీతో అగ్ర స్థానంలో ఉంది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టిక ఇలా: ఆస్ట్రేలియా 36 పాయింట్లు 100 పర్సెంటేజీ, సౌతాఫ్రికా 12 పాయింట్లు 66.67 పర్సెంటేజీ, శ్రీలంక 16 పాయింట్లు 66.67 పర్సెంటేజీ, భారత్ 52 పాయింట్లు 54.17 పర్సెంటేజీ, పాకిస్తాన్ 12 పాయింట్లు 50 పర్సెంటేజీ, ఇంగ్లాండ్ 26 పాయింట్లు 43.33 పర్సెంటేజీ బంగ్లా 4 పాయింట్లు 16.67 పర్సెంటేజీ, వెస్టిండీస్ 0 పాయింట్ 0 పర్సెంటేజీ. 2027 జూన్ నాటికి ఈ పాయింట్ల పట్టికలో టాప్ టు లో నిలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉంటుంది.



'మా చిన్ని శివ' వీడియో సాంగ్ రిలీజ్

ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ స్వరపర్చి పాడిన మా చిన్ని శివ డివోషనల్ వీడియో సాంగ్ లాంచ్ ఈవెంట్ ఆదివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మా చిన్ని శివ సాంగ్ ను విడుదల చేశారు. ఈ పాటను జి. మణి లక్ష్మణరావు ప్రొడ్యూస్ చేశారు. భారతి బాబు లిరిక్స్ అందించగా శ్రీరామ్ కంగటాల డీవోపీ, ఎడిటింగ్ తో పాటు దర్శకత్వ బాధ్యతలు వహించారు.



రాజ్ తరుణ్ 'టార్టాయిస్' చిత్రం ప్రారంభం


"పగలు రాత్రి కలవకూడదు అన్నది దైవ నిర్ణయం అయితే, కత్తి తో చావును కలపాలన్నది మానవ నిర్ణయం. రాత్రి జరిగే హత్యలకి సాక్ష్యం ఈ చంద్రుడు. వాడు ఎప్పటికి సాక్షిగా రాడు. కష్టాల్లో వున్న వాళ్ళని కాపాడే వాడే కథానాయకుడు. కానీ ఆ కాపాడే వాడే చంపడం మొదలు పెడితే " ప్రశ్విత ఎంటర్టైన్మెంట్, ఎస్ కె గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్ మరియు ఎన్ వి ఎల్ క్రియేషన్స్ పతాకం పై రాజ్ తరుణ్, అమృత చౌదరి హీరో హీరోయిన్ గా శ్రీనివాస్ అవసరాల మరియు ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలో రిత్విక్ కుమార్ దర్శకత్వంలో శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి మరియు రామిశెట్టి రాంబాబు గార్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "టార్టాయిస్". ఈ చిత్రం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం అయింది. అలాగే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత చంద్రబోస్ గారు లిరిక్స్ అందించగా అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు.



'ప్రేమంటే' ట్రైలర్ రిలీజ్

ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆనంది హీరోయిన్ గా నటిస్తోంది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మాణంలో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ (SVCLLP) బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ గారికి ట్రిబ్యూట్ గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ సినిమా టీజర్, సాంగ్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. కొత్తగా పెళ్ళయిన జంట జీవితంలోని ప్రేమ, గొడవలు, సరదాలు, సంతోషాలని ట్రైలర్ ఫన్ రోలర్ కోస్టర్ రైడ్ లా ప్రజెంట్ చేసింది.ప్రియదర్శి నేచరల్, హ్యూమరస్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. ప్రియదర్శి, ఆనంది కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి సిట్యువేషన్ ఎంటర్టైనింగ్ గా వుంది. కానిస్టేబుల్ క్యారెక్టర్ లో సుమ కనకాల తన సిగ్నేచర్ మార్క్ తో అలరించారు. ట్రైలర్ చివర్లో తను చెప్పిన డైలాగ్ హైలెట్ గా నిలిచింది.

అఖండ 2: తాండవం నుండి మరో పాట.. నవంబర్ 18న



గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్స్, ఫస్ట్ సింగిల్ తాండవం అద్భుతమైన రెస్పాన్స్ తో భారీ అంచనాలు సృష్టించాయి. మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. అఖండ 2 సెకండ్ సింగిల్ 'జాజికాయ' నవంబర్ 18న గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ సాంగ్ అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ గా ఉండబోతోంది. తమన్ థియేటర్స్ దద్దరిల్లే పాటని కంపోజ్ చేశారు. గ్రాండ్ సెట్ లో షూట్ చేసిన ఈ సాంగ్ లో బాలకృష్ణ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఫ్యాన్స్ ని అద్భుతంగా అలరించనున్నాయి. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో బాలయ్య ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంది.



చావు పుట్టుకల మధ్య భావోద్వేగాన్ని తెలియజేసే 'దండోరా'

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 25న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. సోమవారం ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. అసలు టీజర్‌లో దర్శకుడు ఏం చెప్పాడు.. సినిమా ఎలా ఉండబోతుందనే విషయాల కోసం టీజర్‌ను గమనిస్తే.. ప్రేమికుడు ప్రేయసితో మాట్లాడుతూ ఆమెను ముద్దు పెట్టుకుంటానని అంటాడు. 'ఏం చేద్దామనుకుంటున్నావ్.. పిచ్చిపిచ్చిగా ఉందా' అంటూ ఆ అమ్మాయి రివర్స్ అయ్యే సీన్ కామెడీగా ఉంటుంది. అలా మొదలైన టీజర్‌లో నెక్ట్స్ రెండు పాత్రలను పరిచయం చేశాడు. ఓ పాత్ర సర్పంచ్.. ఈ పాత్రలో నవదీప్ నటించాడు. కూలింగ్ గ్లాసెస్ వేసుకుని అందరూ నమస్కారం పెడుతుంటే తను కూడా వారికి విష్ చేస్తూ దర్పంగా ఉండే పాత్రలో నవదీప్ కనిపించాడు. మరో పాత్రను పరిచయం చేశారు.. అందులో నటుడు శివాజీ కనిపించారు. 'హైదరాబాద్ పో..అమెరికా పో.. యాడికైనా బో.. చస్తే ఇడీకే తేవాలె' అని చెబుతుంటాడు. మేం తంతే లేవనోళ్లు.. అయినొచ్చి గొకితే లేస్తరని ఎందివయా ఇది' అని వెటకారంగా నవదీప్ చెప్పే డైలాగ్.. పల్లెటూర్లు కొన్ని సీన్స్ కామెడీ టచ్‌తో సాగేలా ఉన్నాయి. మరో కొత్త పాత్ర ఎంట్రీ.. నందు. భార్య కూతుర్ని తిడుతుంటాడు. అలాగే బిందు మాధవి.. వేశ్య పాత్రలో కనిపించింది. 'ఎవరు చెప్పారు నేను తప్పు చేస్తున్నానని.. వాళ్లు డబ్బులిస్తున్నారు.. నేను వాళ్లకి సర్వీస్ చేస్తున్నానంటూ' ఆమె శివాజీతో చెప్పిన డైలాగ్..సీన్స్‌తో పాత్రలను పరిచయం చేసిన దర్శకుడు నెక్ట్స్ సీన్‌లో ఓ ఎమోషనల్ కోణాన్ని ఆవిష్కరించాడు. శవాన్ని మోస్తూ తీసుకెళుతుంటారు. అక్కడ ఓ పిల్లాడు అన్నా.. మా అవ్వను ఇంత దూరం ఎందుకు తీసుకెళుతున్నారని ప్రశ్నిస్తాడు. 'నాలుగు పుస్తకాలు చదివి.. లోకమంతా తెలిసినట్లు మాట్లాడొద్దు.. నీకు తెలియని లోకం ఇంకోటుందిరా' అంటూ శివాజీ చెప్పే డైలాగ్ చూస్తుంటే సినిమాలో మరేదో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ ఉందని తెలుస్తోంది. పుట్టుక.. చావు మధ్య మనిషి ఎదుర్కొనే సంఘర్షణ, పరిస్థితులు, భావోద్వేగాలు గురించి చెప్పే కథాంశంతో 'దండోరా' రూపొందుతోందని స్పష్టమవుతోంది. దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు.

జయకృష్ణ ఘట్టమనేని #AB4 లో హీరోయిన్ గా రషా తడాని



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు, జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా లాంచ్ అవుతున్నారు. RX 100, మంగళవారం వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల విజనరీ ఫిల్మ్ మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయ కృష్ణ వెండితెర అరంగేట్రం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్ అశ్వినీ దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. అద్భుతమైన కొండల మధ్య సాగే సినిమా మనసుకు హత్తుకునే ప్రేమకథ ప్రధానంగా ఉంటుంది. భావోద్వేగాలు, నిజాయితీ, రియలిజం కలగలిపిన ఈ సినిమా కొత్త తరహా ప్రేమకథగా ఉండబోతుంది. ఈ చిత్రాన్ని కొన్నిరోజుల క్రితం ఎనౌన్స్ చేశారు. ఇప్పుడు మేకర్స్ జయ కృష్ణ ఘట్టమనేని సరసన హీరోయిన్ గా నేషనల్ సెన్సేషన్ రషా తడానిని అఫీషియల్ వెల్కమ్ చేశారు. తన చిత్రాల్లో మహిళా పాత్రలకు బలమైన క్యారెక్టరైజేషన్స్ రాసే దర్శకుడు అజయ్ భూపతి, రషా కోసం ఇంటెన్స్ క్యారెక్టర్ ని డిజైన్ చేశారు. ఈ నెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. టైటిల్‌తో పాటు మరిన్ని వివరాలు త్వరలోనే రివీల్ చేస్తారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at H.No. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200